సాక్షి 24|7

కామారెడ్డి

సోమవారం 1-1-2018



కామారెడ్డిలో సంబురాలు జరుపుకుంటున్న ప్రజలు

కొత్త సంబురం

కాల చక్రంలో మరో ఏడాది గడిచిపోయింది. 2017కు బైబై చెబుతూ 2018 రానే వచ్చింది. గత కాలపు జ్ఞాపకాలను మదిలో నింపుకున్న ప్రజ.. కొత్త ఆశలతో ఆంగ్ల నూతన సంవత్సరాదికి ఘన స్వాగతం పలికింది. ఆదివారం రాత్రి జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. సంబురాలు అంబరాన్నంటాయి. కేక్‌లు కట్ చేయడం, పటాకులు కాల్చడంతోపాటు బ్యాండు మేళం, డీజేలకు అనుగుణంగా నృత్యం చేశారు. పలువురు ఆదివారం సాయంత్రంనుంచే విందులు, వినోదాల్లో మునిగి తేలారు. ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, ఇళ్లల్లోనూ పెద్ద ఎత్తున వేడుకలు జరిగాయి. తాగి వీరంగం సృష్టించకుండా జిల్లా పోలీసు యంత్రాంగం భారీ భద్రత ఏర్పాట్లు చేసింది. రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంది.

సాక్షి, కామారెడ్డి

–వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో..

కౌశల్య యోజన



యువతకు ఉపాధి బాట

- జిల్లా కేంద్రంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కేంద్రం
- ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం
- శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించనున్న అధికారులు

గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు చూపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలో త్వరలోనే ఈ కేంద్రం ప్రారంభం కానుంది.

సాక్షి, కామారెడ్డి:

ఇప్పటి వరకు పాత జిల్లాల్లోనే కౌశల్య యోజన కేంద్రాలు ఉన్నాయి. కొత్త జిల్లాల్లోనూ వీటిని ఏర్పాటు చేయడానికి గ్రామీణాభివృద్ధి సంస్థ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. వసతి కోసం పలు చోట్ల స్థలాలను పరిశీలించిన అధికారులు.. కలెక్టరేట్‌కు సమీపంలోని డెయిరీ టెక్నాలజీ కాలేజీలో వసతి గృహంపై అంతస్తును ఇందుకోసం

- మిగతా 2లో..



హెలికాప్టర్ దిగి వస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

ప్రజలు నచ్చే విధంగా పనిచేస్తాం

- వివరాలు 16లో

పట్టాలెక్కని

పల్లె ప్రగతి

- వివరాలు 11లో

నేతలే నిర్ణేతలు!



- సబ్సిడీ రుణాల వ్యవహారంలో వారిదే హవా
- మండలాల్లో చక్రం తిప్పుతున్న నాయకులు
- వారు చెప్పిన వారికే రుణాలు మంజూరు
- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో నామమాత్రంగానే అధికారుల పాత్ర
- ఏటా ఇదే తంతు.. అర్హులకు మొండిచేయి
- అధికార పార్టీ అనుచరులకే లోన్లు

"ఆర్మూర్ నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన సాయిలు.. రూ.లక్ష సబ్సిడీ రుణం కోసం బ్యాంకు అనుమతితో ఎస్టీ సంక్షేమ శాఖ ద్వారా గత మూడేళ్లుగా దరఖాస్తులు చేసుకుంటున్నాడు. కానీ ఎంపికైన లబ్ధిదారుల జాబితాలో అతని పేరు ఉండడం లేదు. మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఎదురు కావడంతో చిర్రెత్తుకొచ్చి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా, అసలు విషయం తెలిసింది. అధికార పార్టీ నేతల సిఫారసుతో వస్తే నీకూ రుణం మంజూరవుతుందని అధికారులు చెప్పడంతో కంగుతిన్నాడు. రుణం మంజూరు కావాలంటే స్థానిక ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాలా? అని ముక్కున వేలేసుకున్నాడు."

సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలోనే కాదు.. సబ్సిడీ రుణాల మంజూరులోనూ అధికార పార్టీ నేతల హవా కొనసాగుతోంది. వారు సూచించిన వారికే రుణం మంజూరవుతోంది. వాస్తవానికి ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులతో కూడిన జాబితా రూపొందించాల్సిన మండల అధికారులు కీలుబొమ్మలుగా మారారు. తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ఇచ్చిన జాబితానే ఫైనల్ చేసి జిల్లా కార్యాలయాలకు పంపుతున్నారు. లేకపోతే సదరు అధికారులను నాయకులు టార్గెట్ చేసుకుంటున్నారు. దీంతో నేతాశ్రీల కటాక్షం ఉన్న వారికే రాయితీ రుణాలు మంజూరవుతుండగా, అర్హులకు మాత్రం నిరాశే మిగులుతోంది.

- ఇందూరు(నిజామాబాద్ అర్బన్)

- వివరాలు 4లో



పార్కింగ్‌కూ జీఎస్టీ

- రైల్వే స్టేషన్‌లో వసూలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- నిబంధనల మేరకే అంటున్న నిర్వాహకులు

కామారెడ్డి అర్బన్:

వాహనాల పార్కింగ్‌పైనా జీఎస్టీ విధిస్తున్నారు. 18 శాతం పన్ను వేస్తుండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దేశంలో అనేక విడివిడి పన్నులను కలిపి ఒకే పన్నులో విలీనం చేస్తూ కేంద్రం వస్తు, సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) తీసుకువచ్చిన విషయం తెలిసిందే.. జీఎస్టీతో ప్రజలపై పన్నుల భారం తగ్గిందో లేదో కాని.. కొన్ని సేవలపై అదనపు భారం పెరిగింది. వాహనాల పార్కింగ్‌కూ పన్ను విధిస్తున్నారు. రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ చేసిన వాహనాలకు 18 శాతం పన్ను విధించాలని జూలైలోనే ఆదేశాలు అందాయని

- మిగతా 2లో..

పార్కింగ్‌కూ జీఎస్టీ



కామారెడ్డి రైల్వేస్టేషన్ పార్కింగ్ స్టాండ్‌లో నిలిపిన వాహనాలు

▶మొదటిపేజీ తరువాయి

పార్కింగ్ ఏజెన్సీ నిర్వాహకులు పేర్కొంటున్నారు. అందుకు అనుగుణంగానే పన్ను వసూలు చేస్తున్నామంటున్నారు.

కారు, బైక్, సైకిల్ పార్కింగ్‌పై వసూలు చేసే రుసుము(18 శాతం జీఎస్టీతో కలిపి)కు సంబంధించిన బోర్డును కామారెడ్డి రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేశారు. 4 గంటలు, 8, 12, 16, 20, 24 గంటల చొప్పున పార్కింగ్ రుసుము చెల్లించాలి. స్టేషన్‌లో 12 గంటలపాటు బైక్‌ను పార్కింగ్ చేస్తే రూ. 28.32, కారుకు రూ. 42.48, సైకిల్‌కు రూ. 10.62 చెల్లించాల్సి ఉంటుంది. కామారెడ్డి సమీప గ్రామాలనుంచి రోజూ వందలాది మంది ఉద్యోగులు, ప్రజలు పనుల నిమిత్తం రైల్వే స్టేషన్‌లో వాహనాలను పార్క్ చేసి నిజామాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్తుంటారు. జీఎస్టీతో కలిపి బిల్లు తడిసి మోపెడు అవుతోందని వారు పేర్కొంటున్నారు. చిల్లర సమస్యతో నిండు రూపాయి తీసుకుంటున్నారన్నారు. రైల్వేలలో ఎక్కువగా పేదలు, సామాన్యులే ప్రయాణిస్తారని, పార్కింగ్ రుసుములో జీఎస్టీ తొలగించాలని కోరుతున్నారు.

జీఎస్టీ ఎత్తివేయాలి



ఇంటి నుంచి బైక్‌పై వచ్చి రైల్వే స్టేషన్‌లో పార్క్ చేస్తాను. జీఎస్టీ వల్ల గతంలో కంటే 18 శాతం అదనంగా పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి వస్తోంది. రైలు చార్జీలకంటే పార్కింగ్ చార్జీనే ఎక్కువ అవుతోంది.

– బాలాచారి, ఉపాధ్యాయుడు, కామారెడ్డి

లైసెన్సు రుసుముపై జీఎస్టీ వేశారు



కామారెడ్డి రైల్వేపార్కింగ్ నిర్వహణ కోసం దక్షిణ మధ్య రైల్వే శాఖకు ఏడాదికి రూ. 3.80 లక్షల రుసుము చెల్లించి, కాంట్రాక్ట్ దక్కించుకున్నాం. దీనిపై అదనంగా 18శాతం జీఎస్టీ చెల్లించాం. దీంతో జీఎస్టీ భారం వాహనదారులపై వేయాల్సి వస్తోంది.

– ఎంఏ మాజిద్, పార్కింగ్ నిర్వాహకుడు, కామారెడ్డి

కౌశల్య యోజన

▶మొదటిపేజీ తరువాయి

వినియోగించుకోవాలని నిర్ణయించారు. కలెక్టర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు డెయిరీ కళాశాల ఆవరణలోని ఓ భవనంలో శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పడానికి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇక్కడ ఏర్పాటు చేస్తున్న కేంద్రంలో ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా మార్కెటింగ్ స్కిల్స్ నేర్పుతారు. ఒక బ్యాచ్‌లో 35 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. అంతకంటే ఎక్కువ మంది వస్తే రెండు బ్యాచులు చేస్తామంటున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు నిరుద్యోగ యువత ఈ శిక్షణకు అర్హులు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటవుతోంది. అవసరమైన వసతులు కల్పించడం, నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించడం వంటి పనులను డీఆర్‌డీఏనే పర్యవేక్షించనుంది. డీఆర్‌డీఏ జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ దీనిని పర్యవేక్షిస్తారు.

ఉచిత వసతి, భోజనం..

శిక్షణ కేంద్రంలో నిరుద్యోగులకు భోజనం, ఉండడానికి వసతి, దుస్తులు, షూస్ ఇలా అన్నింటినీ ఉచితంగా అందిస్తారు. మూడు నెలల పాటు వారికి మార్కెటింగ్ మెలకువలు నేర్పుతారు. శిక్షణలో నేర్పే అంశాలు మల్టీనేషనల్ కంపెనీలకు చెందిన షాపింగ్ మాల్స్‌లో పనిచేయడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

ఉద్యోగానికి దారి..

శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. వారిని ఉద్యోగాలకోసం నిర్వహించే ఇంటర్వ్యూలకు తీసుకెళతారు. ఇంటర్వ్యూలకు వెళ్లే సమయంలో ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పిస్తారు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగ, ఉపాధి కల్పించేదాకా సంస్థ వారి వెన్నంటి ఉంటుంది.

యువతకు ఉపయోగకరం

జిల్లా కేంద్రంలో ఉచితంగా భోజనం, వసతులు కల్పించి శిక్షణ ఇవ్వడానికి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండడం వల్ల నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. జిల్లాలో వేలాది మంది నిరుద్యోగ యువకులు ఉపాధి అవకాశాలకోసం పట్టణాలకు వలస వెళుతున్నారు. ఈ నేపథ్యంలో కౌశల్య శిక్షణ కేంద్రం ద్వారా ఎంతోకొంత ప్రయోజనం ఉంటుందని ఆశిస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా మార్కెటింగ్ రంగంలో శిక్షణ పొందడం ద్వారా మంచి అవకాశాలు పొందడానికి ఆస్కారం ఉంటుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందినవారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంఎన్‌సీ కంపెనీలను పిలుస్తారు. తద్వారా శిక్షణ పొందిన వారికి ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు.

అలరించిన 'స్వరమాధురి'



నిజామాబాద్‌కల్చరల్: స్వరమాధురి ఆధ్వర్యంలో నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం 'స్వర సౌరభం' కా ర్యక్రమం నిర్వహించారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అలనా టి పాటలు పాడి సందడి చేశారు. కళాకా రులు కొప్పుల వెంకటేశ్వర రావు, సముద్రాల రాములు, రవికుమార్‌లు ఆలపించిన అలనాటి మేటి చిత్రాల పాటలు అందరిని అలరించాయి. స్వరమాధురి సంస్థ అధ్యక్షుడు నాగరాజ్, రవికుమార్ లు ఘంటసాల మధురగీతాలను ఆలపించి యుట్యూబ్ ద్వారా అప్‌లోడ్ చేసి విడుదల చేశారు. స్వరమధురి సంస్థ స భ్యుడు ఎం. గోవింద్, భాస్కర్, కంచెట్టి నర్సింలు, శంకర్, కాలూరు బాబు, చంద్రశేఖర్, కళాకారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పాలసీ అమలులో విఫలం

ఇందల్‌వాయి:

తెలంగాణలో రోజు ఏదో ఒక్క చోట గల్ఫ్ బాధితులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వానికి పట్టడం లేదని తెలంగాణ గల్ఫ్ బాధితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు అన్నారు. ఆదివారం మస్కట్‌లో ఉరి వేసుకున్న గన్నారం గ్రామానికి చెందిన బొడ్డుల సాగర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐ పాలసి అమలు చేసి మృతి చెందిన గల్ఫ్ బాదితుల కుటుంబాలకు 6 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఆ కుటుంబాన్ని అన్ని విదాలుగా ఆదుకుంగామని హామీలు ఇచ్చి ఇప్పుడు చనిపోయిన మృత దేహాన్ని స్వగ్రామానికి తెప్పించేందుకు చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు. గల్ఫ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌తో కలిసి మంగళవారం రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐ పాలసీని అమలు చేసి గల్ఫ్ బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న, నాయకులు కేపీ రెడ్డిలు ఉన్నారు.

వైభవంగా లింగార్చన

నిజామాబాద్‌కల్చరల్: నగరంలోని కిషన్‌గంజ్‌లో గల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పుష్కర సంబురం వైభవంగా నిర్వహించారు. ప్రస్తుత పాలక వర్గం ఎన్నికై ఆదివారంతో 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పుష్కర సంబురం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేలేటీ గౌరిశంకరశర్మ, ప్రవీణ్‌కుమారశర్మలు ఆలయ కార్యవర్గం బాధ్యులు,సభ్యులు కుటుంబసమేతంగా ఆలయ ప్రాంగణంలో 108 పార్థివలింగాలకు భక్తిశ్రద్ధలతో లింగార్చన, పుష్పర్చాన, బిల్వార్చన కార్యక్రమాలు విశేష పూజలు చేశారు. అనంతరం పార్థివ లింగాలను బాసరలోని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.



కార్యక్రమంలో పార్శి మహేశ్వర్‌గుప్తా, కమిటీ ఉపాధ్యక్షుడు గజవాడ నరేందర్‌గుప్తా, టి. శ్రీనివాస్‌గుప్తా, మోటూరి వెంకటేశంగుప్తా, చెన్న గంగరత్నం గుప్తా తదితరులు పాల్గొన్నారు.



పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

యజ్ఞంతో సకల శుభాలు

నిజామాబాద్‌కల్చరల్: యజ్ఞంతో సకల శుభాలు కలుగుతాయని ఇందూరు యజ్ఞ సమితి అధ్యక్షుడు మూడ నాగభూషణంగుప్తా అన్నారు. ఆదివారం సాయంత్రం ఇందూరు యజ్ఞ సమితి ఆధ్వర్యంలో నగరంలోని దేవిరోడ్‌లో నివసించే తోడ్పునూరి విశ్వనాథంగుప్తా-సులోచన దంపతుల ఇంట్లో గాయత్రి యజ్ఞం పురోహితుడు చిరంజీవాచార్యులు పౌరోహిత్యంలో వైభవంగా నిర్వహించి యజ్ఞ యజమానులను సన్మానించారు. కార్యక్రమంలో యజ్ఞ సమితి సభ్యులు మాధవరావు, భూమయ్య, శంకరయ్య, గౌరిశంకర శర్మ, వి.ఎస్.ఎన్.మూర్తి, సూర్యనారాయణగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

రోజంతా పని చేసి ఇంటికొచ్చినవారికి 'నాన్నా.. అమ్మా.. పిన్ని.. బాబాయ్.. నాన్నమ్మా.. తాతయ్యా'.. అంటూ పలికే చిన్నారుల ముద్దు మాటలతో అలసిసొలసిన మనసంతా తేలికవుతుంది!. అయితే ఆ చిన్నారుల విషయం పెద్దలు పలు సందర్భాల్లో చిన్న చిన్న తప్పులు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. అందుకు ఇటీవల ఉమ్మడి జిల్లాలో జరిగిన పలు సంఘటనలే నిదర్శనం.

తప్పెవరిది?



- చిన్నారులను మింగేస్తున్న ప్రమాదాలు
- కన్నవారికి కడుపు కోతలు
- నెల వ్యవధిలో నాలుగు ఘటనలు
- నిర్లక్ష్యమే కారణమవుతోంది

కామారెడ్డి క్రైం:

ముద్దుముద్దు మాటలు, బుడిబుడి అడుగులు, కేరింతలతో ఇల్లంతా సందడి చేసే చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అవి రోడ్డు, నీటిలో పడడం వంటివి జరుగుతున్నాయి. చిన్నారుల ఆలనా, పాలనలో చూస్తున్న చిన్న చిన్న తప్పిదాలు వారి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. తల్లిదండ్రులకు కడుపు కోతను మిగుల్చుతున్నాయి. ఒక డిసెంబర్ నెలలోనే ఉమ్మడి జిల్లాలో నాలుగు చోట్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. చిన్నారుల అడుగులు ప్రమాదాల వైపు పడకుండా అప్రమత్తం కావాల్సిన అవగాహనను అందరూ గుర్తించాలి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఇంటి దీపాన్ని కాపాడుకోవడం కష్టమే!. చిన్న కుటుంబాలు, తీరిక లేకుండా పనులు ఇలాంటి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రమాదాలు ఏ రూపంలో వస్తాయో తెలియకపోవచ్చు. అయితే అలాంటి పరిస్థితులనైనా చక్కబెట్టుకోవాల్సిన, రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన విషయాలపై ప్రజల్లో ఇంకా అవగాహన రావాల్సి ఉంది. రెండు రోజుల క్రితం రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో ఓ ఏడాదిన్నర వయస్సున్న బాలుడు ఇంటి ముందు ఆడుకుంటూ వెళ్లగా బస్సు ఢీకొని మృతి చెందిన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది.

వీటిని మరిచిపోతారు..!

గడిచిన నాలుగు నెలల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనల్లో 20 మంది వరకు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఎక్కడ చూసినా వారిని చూసుకోవడంలో కుటుంబంలోని సభ్యులు చేస్తున్న చిన్న చిన్న తప్పిదాలే కనిపిస్తున్నాయి. నీటి కుంటలకు అడ్డు ఉండదు. నీటి తొట్టెలకు మూతలుండవు. పనుల్లో పడిపోయి పిల్లలు బయటకు వెళ్లకుండా చూసుకోవడం నిర్లక్ష్యం. విద్యుత్ వైర్లు సరిచేసుకోకపోవడం వంటి చిన్న చిన్న ఏమరుపాట్లు స్పష్టంగా కన్పిస్తున్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకుంటే చిన్నారులు ప్రమాదాల బారిన పడకుండా అరికట్టవచ్చు. వారిపై ఎప్పుడూ ఓ కన్నేసి ఉంచాలన్న విషయాన్ని మరువకూడదు.

వరుసగా ఘటనలు..

ఎంత సంపాదించినా, ఎంత కూడగట్టినా పిల్లల కోసమే అంటారు. అలాంటిది చిన్నారుల భద్రత విషయంలో అక్కడక్కడా నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. ప్రమాదాలకు కారణమయ్యే నీటి గుంతలు, నీటి తొట్లెలు, విద్యుత్ వైర్లు, వాహనాలు మన చుట్టే ఉంటున్నా ప్రమాదాలను గుర్తించడం లేదు.

- రెంజల్ మండలం సాటాపూర్‌లోని ఇంటి ముందు ఆడకుంటున్న ఏడాదిన్నర వయస్సున్న శివనారాయణస్వామి అనే బాలుడు చనిపోయాడు.
- రాజంపేట మండలం కొండాపూర్‌లో ఈనెల 27న విజయ్ అనే రెండేళ్ల బాలుడు నిద్రలో నుంచి లేచి ఆడుకుంటూ వెళ్లి ఇంటి ఆవరణలో ఉన్న నీటి కుంటలో పడి చనిపోయాడు.
- డిసెంబర్ 17న ఎడపల్లి మండలం దుబ్బతండాకు చెందిన రిషిక(3) అనే బాలిక గ్రామానికి ఆనుకున్న ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు డి.46 కెనాల్‌లో పడి గల్లంతయ్యింది. మరుసటి రోజు ఆమె మృతదేహాన్ని గుర్తించారు.
- లింగంపేట మండలం సజ్జన్‌పల్లిలో ఈనెల 12న రుత్విక్ అనే 13 నెలల వయస్సు గల బాలుడు ఆడుకుంటూ వెళ్లి టీవీ దగ్గరున్న కరెంటు వైర్లు తాకగడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు.
- గత ఆగస్టు నెలలో కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలో ఇద్దరు రెండేళ్ల కవలలు ఆడుకుంటూ వెళ్లి రైలు కింద పడి మృతిచెందిన సంఘటన వారి కుటుంబంలో విషాదాన్ని నింపింది.
- లింగంపేట మండలం కన్నాపూర్ తండా సమీపంలో అటవీశాఖ తత్వించిన కందకాల్లో పడిపోయి అక్కాతమ్ముళ్లయిన చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే.

కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

SUICIDE

మాక్లూర్: మండలంలోని గొట్టుముక్కుల గ్రామానికి చెందిన మమత(19) అనే యువతి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని మృతి చెందినట్లు ఎస్‌ఐ రాముడాయుడు ఆదివారం తెలిపారు. మృతురాలు కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. మందులు వాడినా వ్యాధి నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంది. తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టు మార్టం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు



అరవింద్ మృతదేహం

వర్ని(బాన్సువాడ): మండలంలోని మోస్రా గ్రామానికి చెందిన శామకూర అరవింద్ రెడ్డి(37) అనే వ్యక్తి మృతదేహం ఆదివారం ఎడపల్లి మండలం అలీసాగర్ చెరువులో లభ్యమైనట్లు ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు. మోస్రా గ్రామానికి చెందిన అరవింద్‌రెడ్డి శనివారం ఉదయం ఇంట్లోంచి వెళ్లి తిరిగిరాలేదు. ఐదేళ్లుగా అరవింద్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మధ్యాహ్నం మందులు వేసుకునేందుకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో రాత్రి వర్ని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం గాలించినా చింతకుంట శివారులో నిజాంసాగర్ కాలువ గట్టుపై అరవింద్‌రెడ్డి బైక్ కన్పించింది. దీంతో కాలువలో గాలిస్తూ వెతుకుతూ వెళ్లగా ఎడపల్లి మండలం అలీసాగర్ చెరువులో మృతదేహం లభ్యమైనట్టు ఎస్‌ఐ వివరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

2వేల లీటర్ల కిరోసిన్ పట్టివేత



నాగన్‌పల్లి బ్రిడ్జి వద్ద పట్టుకున్న పోలీసులు

బోధన్‌టౌన్(బోధన్): మహారాష్ట్రలోని బిలోలి నుంచి బోధన్‌కు బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 2 వేల లీటర్ల కిరోసిన్‌ను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన ఎంహెచ్ 26ఏడీ 9923 నంబరు గల బొలేరో వాహనంలో బోధన్‌కు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ శివారులోని నాగన్‌పల్లి బ్రిడ్జి వద్ద నిఘా నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. కిరోసిన్‌తో ఉన్న బొలేరో వాహనాన్ని పట్టుకున్నామని ఆటోడ్రైవర్ అజీమ్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్ తరలించామని తెలిపారు. సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు వసంత, శశిభూషణ్ ఆధ్వర్యంలో పంచనామా చేసి కేసు నమోదు చేశామన్నారు. తనిఖీలో సిబ్బంది వంశీ, ఎజాజ్ ఉన్నారు.

లారీ బోల్తా: తప్పిన ప్రమాదం



నిజాంసాగర్(జుక్కల్): నాందేడ్- సంగారెడ్డి జాతీయ రహదారిపై మద్నూర్ మండలం పెద్ద ఎక్లారా గేటు వద్ద ఆదివారం వేకువజామున ఓ లారీ బోల్తాపడింది. హైదరాబాద్ నుంచి నాందేడ్ వైపునకు వెళ్తున్న లారీ ప్రధాన రహదారిపై బోల్తా పడడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదవశధాత్తు ప్రధాన రహదారిపైన లారీ బోల్తా పడగా డ్రైవర్, క్లీనర్ క్షురక్షితంగా బయట పడ్డారు. దీంతో కొద్దిసేపు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. స్థానిక పోలీసులు బోల్తాపడిన వాహనాన్ని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

విద్యార్థిని అదృశ్యంపై ఫిర్యాదు

MISSING

నవీపేట(బోధన్): మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన టెన్త్ విద్యార్థిని నిఖితరాణి ఈనెల 30 నుంచి కనిపించకుండా పోయినట్లు ఎస్‌ఐ నరేష్ ఆదివారం తెలిపారు. రెండు రోజులుగా పాఠశాలకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పిన విద్యార్థిని అసలు పాఠశాలకు వెళ్లలేదన్నారు. ఈనెల 30న ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వాకబు చేశారన్నారు. ఆచూకీ ల భ్యం కాకపోవడంతో బాలిక తండ్రి మట్టపల్లి ఫిర్యాదు చేశాడన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామమన్నారు.

డయల్ యువర్ సీపీ రేపటికి వాయిదా

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమాన్ని మంగళవారానికి వాయిదా వేశారని పోలీస్ కమిషనర్ కార్తికేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీపీ కోరారు. ప్రజలు 08462-228433 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను సీపీకి తెలుపాలని కోరారు. ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడం జ రుగుతుందన్నారు. డయల్ యువర్ సీపీ వాయిదాను ప్రజలు గమనించాలని సూచించారు.

షీ టీంలకు చిక్కిన 24 మంది ఆకతాయిలు

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): మహిళలను, యువతలను వేధించే ఆకతాయిలను పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన షీ టీంలకు 24 మంది పట్టుబడినట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ సబ్ డివిజన్లలో గత నెల డిసెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు షీ టీం బృందాలు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 24 మంది ఆకతాయిలను పట్టుకున్నారని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు అధికంగా ఉండే ప్రాంతాలను ఎంచుకుని అక్కడ మఫ్టీలో పోలీసులు సాధారణ ప్రజలలో కలిసిపోయి, వీరి వద్ద ఉండే నిఘా కెమెరాల ద్వారా ఆకతాయిల వేధింపులు రికార్డు చేసుకుంటారని తెలిపారు. నేర స్వభావం ఆధారంగా నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించేందుకు, లేదా వారిపై కేసులు నమోదు చేయడంగాని చేస్తామని తెలిపారు. ఆకతాయిలు వేధింపులు చేస్తుంటే వాట్సాప్ నంబరు 9490618029కు మెసెజ్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. నెల వ్యవధిలో షీ టీంలకు పట్టుబడిన వివరాలు సీపీ వెల్లడించారు.

	నిజామాబాద్	ఆర్మూర్	బోధన్
సంఘటనలు	05	06	01
మొత్తం పట్టుబడినవారు	09	14	01
పిట్టీ కేసులు నమోదు	05	-	-
ఎఫ్ఐఆర్ నమోదు	-	-	-
కౌన్సెలింగ్ చేయబడినవారు	04	14	01

ఈ ఠాణాకు మేమే సెంట్రీ

మాచారెడ్డి: ఈ ఠాణాకు మేమే సెంట్రీ.. అంటూ పోలీసు ఠాణా ద్వారా కోతులు ఆదివారం ఇలా ఫోజిచ్చాయి. ఈ సంఘటన మాచారెడ్డి పోలీసు ఠాణా ఎదుట చోటు చేసుకుంది. ఫోజిచ్చిన ఆ కోతులను స్థానికులు ఆసక్తిగా చూసారు.



సోమవారం । జనవరి । 1 । 2018 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

నిజామాబాద్ వాతావరణం

గరిష్టం | కనిష్టం
32.2/14.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్ :	08462-220011
కామారెడ్డి :	08468-220281
ఆర్మూర్ :	7382843238

1800 4257 462

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలున్నాయా? టీచర్లు సరిగ్గా రావడం లేదా? మౌలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా? అయితే పై నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి.

మెడికల్ షాపులు

అరుణ్ ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462-255255
అపోలో ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462-221011
హెటిరో ఫార్మసీ, నిజామాబాద్	9247009705
హెటిరో ఫార్మసీ, కామారెడ్డి	08462-223333
లక్ష్మి మెడికల్, బడాబజార్ నిజామాబాద్	08462-232827
అపోలో ఫార్మసీ, బడాబజార్, నిజామాబాద్	251178
మెట్రో, ఖలీల్‌వాడి, నిజామాబాద్	9297009705
అపోలో మెడికల్, ఖలీల్‌వాడి నిజామాబాద్	9177333848
మెడ్‌ప్లస్	236913
మమత మెడికల్స్, ఆర్మూర్	223595
శ్రీదేవి మెడికల్, ఆర్మూర్	225369

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు


శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు

శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752-255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522






భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

నేతలే నిర్ణేతలు!

ఇందూరు(నిజామాబాద్ అర్బన్):

స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు తమ అనుచరుల ‘రుణం’ తీర్చుకుంటున్నారు. సబ్సిడీ రుణాలు వారికే వచ్చేలా ఒత్తిడి తెస్తున్నారు. ఫలితంగా రాయితీ రుణాలు పేదలకు అందని ద్రాక్షలా మారాయి. అతికష్టం మీద బ్యాంకుల చుట్టూ తిరిగి అనుమతి పొంది దరఖాస్తు చేసుకున్న వారికి నిరాశే ఎదురవుతోంది. ఆర్థికంగా స్వయం ప్రతిపత్తితో ఎదగడానికి ఎంత మంది దరఖాస్తులు చేసుకున్నా రుణాలు కొందరికే పరిమితమవుతున్నాయి. అన్ని అర్హతులు ఉన్నా ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, ఇతర నాయకుల కటాక్షం లేకపోతే రుణాలు మంజూరు కావట్లేదు. ప్రస్తుతం జిల్లాలో 2017–18 సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ, ఎస్టీ రుణాల మంజూరు ప్రక్రియ జరుగుతోంది. గత ఆగస్టు నెలలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించగా, వేల సంఖ్యలో ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్టీ రుణాలు 579 యూనిట్లకు గాను 1627 దరఖాస్తులు, 978 ఎస్సీ రుణాల యూనిట్లకు గాను 4,206 అప్లికేషన్లు వచ్చాయి. అయితే, లబ్ధిదారుల ఎంపిక ఎంపీడీవో కార్యాలయాల్లో జరగాల్సి ఉంటుంది. గ్రామ సభలు నిర్వహించి ఐడెంటిఫికేషన్ క్యాంపుల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఎంపీడీవోలే స్వయంగా జాబితా రూపొందించి జిల్లా కార్యాలయాలకు పంపాలి. అయితే, స్థానిక ప్రజాప్రతినిధులు ఇచ్చిన జాబితానే చివరికి ఫైనల్ అవుతోంది.

నేతాశ్రీల ఆశీర్వాదం ఉన్న వారికే..

టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సబ్సిడీ రుణాలకు అందించే రాయితీ మొత్తాన్ని గణనీయంగా పెంచేసింది. రూ.లక్ష లోపు రుణానికి 80 శాతం, రూ.2 లక్షల రుణానికి 70 శాతం, రూ.3–10 పది లక్షల రుణాలకు 60–50 శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. అయితే, యూనిట్ల సంఖ్యను మాత్రం పెంచలేదు. సబ్సిడీ భారీగా ఉండడంతో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఒక్కో యూనిట్‌కు ముగ్గురు పోటీ పడే పరిస్థితి ఏర్పడింది. దీంతో రుణాలను దక్కించుకోవడానికి కొంత మంది అభ్యర్థులు పరిచయమున్న స్థానిక నేతలను ఆశ్రయిస్తున్నారు. వారికి కూడా నయానో బయానో ముట్టజెప్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకున్న ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగి రుణాల మంజూరులో చక్రం తిప్పుతున్నారు. ఆశ్రయించిన వారి పేర్లతో పాటు బంధువుల పేర్లను ఫైనల్ చేసి ఎంపీడీవోల ద్వారా జిల్లా కార్యాలయాలకు పంపుతున్నారు. ఎంపీడీవో అలా పంపని పక్షంలో నేతలు టార్గెట్ చేస్తున్నారు. దీంతో వేరే మార్గం లేక వారి చేతుల్లో కీలుబొమ్మల్లా మారాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆర్మూర్ నియోజకవర్గంలోని మరో మండలంలో అధికారుల పరిస్థితి దయనీయంగా మారింది. లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను స్వతహాగా రూపొందించడానికి ఎంపీడీవో తర్జన భర్జన పడుతున్నారు. ఎందుకంటే, చివరకు ప్రజాప్రతినిధులు ఇచ్చిన జాబితానే పంపాల్సి ఉంటుంది కాబట్టి! అంతేనా.. ఈ మండలం నుంచి స్థానిక నేతలు సిఫారసు చేసిన జాబితానే వస్తుందని రుణాలందించే జిల్లా కార్యాలయాల అధికారులు కూడా కరాఖండీగా చెబుతుండడం విశేషం. ఇలా ఒకటి, రెండు మండలాలే కాదు, జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లోనూ స్థానిక ప్రజాప్రతినిధులు రూపొందించిన జాబితానే ఫైనల్ అవుతోంది.

కళ్లెం వేసేదెవరు..?

మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా మంజూరువుతున్న రుణాలు సామాన్యులకు అందటం లేదు. మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ఇచ్చిన జాబితానే ఫైనల్ చేస్తున్నారని జిల్లా ఉన్నతాధికారులకు తెలిసినా వారు స్పందించడం లేని పరిస్థితి నెలకొంది. ఎటు తిరిగి రుణాల లక్ష్యాన్ని చేరితే చాలని వారు భావిస్తుండడమే అందుక్కారణం. రుణాల మంజూరులో స్థానిక నేతల ప్రమేయానికి అడ్డుకట్ట వేస్తే తప్ప సామాన్యులకు రుణాలు అందే పరిస్థితి లేదు.

హలో సాక్షి..
కామారెడ్డి : 94402 16130,
95539 55625, భిక్కనూరు :
కామారెడ్డి అర్బన్ : 97053 46558,
9397322008, దోమకొండ :
కామారెడ్డి క్రైం : 97053 46559,
9494260200 మాచారెడ్డి :
కామారెడ్డి రూరల్ : 97053 46555

నూతన సంవత్సర శుభాకాంక్షలు

Advt. Spl. Feature

అయ్యప్ప మహాపడిపూజ

భిక్కనూరు: మండల కేంద్రంలోని హరిహరసుత అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మహాడిపూజ నిర్వహించారు. అయ్యప్పమాలను 18 నపర్యాయాలు వేసుకున్న గురుస్వాములు నర్సారెడ్డి, మహేందర్‌రెడ్డి, దుబ్బాగౌడ్ స్వాములు మహాపడి పూజ నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు.



భవన నిర్మాణానికి నిధులు



విప్‌ను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

భిక్కనూరు: మండల కేంద్రంలోని నీలకంఠ సంఘ భవన నిర్మాణానికి రూ.2లక్షలు మంజూరు చేసినట్లు ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నీలకంఘం సంఘ ప్రతినిధులు ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నందరమేశ్, సర్పంచ్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, నీలకంఠం సంఘం ప్రతినిధులు విజయ్, చిరంజీవి, కూడెల్లి వెంకటేశం, కూడెల్లి నర్సింలు, కృష్ణమూర్తి, సిద్ధరాములు, సురేశ్ పాల్గొన్నారు.

ఆ కమిటీని రద్దు చేయాలి

భిక్కనూరు: ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అధ్యయనానికి నియమించిన తిరుపతిరావు కమిటీ ఆ విద్యాసంస్థలకే వత్తాసు పలుకుతోందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ మండల అధ్యక్షులు సురేష్, కార్యదర్శి హమీద్, ప్రతినిధుల ఓంకార్, సమీర్, వెంకేటేశ్ ఉన్నారు.

కుర్చీల విరాళం

భిక్కనూరు: బస్వాపూర్ గ్రామ పది కుర్చీలను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన నర్సింలు, శ్రీకాంత్, భాస్కర్, బాలు, రేవంత్, విక్రమ్‌లు చర్చికి పది కుర్చీలను అందజేశారు.

అటవీశాఖ కళాశాల ప్రొఫెసర్‌గా మమత



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ వర్సిటీ వృక్ష శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమతకు అటవీశాఖ కళాశాల (ములుగు)లో ఫారెస్ట్ బోటనీ ప్రొఫెసర్‌గా ఉద్యోగం లభించింది. డాక్టర్ మమత తెయూలో 2017 మార్చి 1న అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశారు. సుమారు 11ఏళ్ల పాటు వృక్షశాస్త్రంలో తరగతులు బోధించారు. తెయూ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరక్టర్‌గా, ఉమెన్స్ సెల్ డైరక్టర్‌గా, అకడమిక్ ఆడిట్ సెల్ జాయింట్ డైరక్టర్‌గా, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్‌గా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, బోటనీ–ఫారెస్ట్ విభాగాలకు బీవోఎస్ గా వివిధ పదవులు సమర్థవంతంగా నిర్వహించారు. వర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా)కు ఐదు పర్యాయాలు ఉపాధ్యక్షురాలిగా ఎన్నికై, పదేళ్ల పాటు పాటు తన సేవలందించారు. అటవీ శాఖ కళాశాలలో ప్రొఫెసర్‌గా మమతను టూటా అధ్యక్షుడు రాజారాం, కార్యదర్శి పున్నయ్య, అధ్యాపకులు అభినందించారు.

అన్నింట్లో ఇందూరు ఫస్టొచ్చింది

- 2017లో అభివృద్ధిపై ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి
- అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలో జిల్లా ముందంజ
- స్త్రీనిధిలో మొదటి, గొర్రెల పంపిణీలో రెండో స్థానంలో నిలిచాం
- కొత్త ఏడాదిలో మరింత వేగం పెంచుతాం

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): ఏడాది పరిపాలనలో ఇందూరు జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచామని, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను పారదర్శకంగా అమలు చేసి అర్హులకు అందించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్య రంగాలతో పాటు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఉపాధిహామీ, మహిళా సంఘాలకు రుణాలు, కేసీఆర్ కిట్‌లాంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసినట్లు చెప్పారు. కొత్త ఏడాది 2018లో జిల్లా పరిపాలన, అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి మరింత వేగం పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. 2017 ఏడాది ముగింపు సందర్భంగా ఏడాది పరిపాలనపై ఇన్‌చార్జి కలెక్టర్ 'సాక్షి'తో జిల్లాభివృద్ధి గురించి పలు విషయాలు పంచుకున్నారు.



ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

'భూ రికార్డుల' ప్రక్షాళన అద్భుతం

జిల్లాలో 445 గ్రామాలకు గాను 439 గ్రామాల్లో వంద శాతం విజయవంతంగా రికార్డుల ప్రక్షాళన పూర్తయింది. ప్రక్షాళనలో 7,82,284 సర్వే నెంబర్ల పరిధిలో 9,42,289 ఎకరాలున్నట్లు గుర్తించామన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రస్తుతం 34 గ్రామాలకు నీరందిస్తుండగా, మార్చి కల్లా అన్ని గ్రామాలకు త్రాగునీరు అందిస్తామన్నారు. 2017లో 7,012 గొర్రెల యూనిట్లు అందించడానికి రూ.60కోట్ల వరకు వెచ్చించాం.. గొర్రెల పంపిణీలో రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. అదే విధంగా మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలను 670 చెరువుల్లో విడుదల చేశాం. రూ.5కోట్లతో చేప పిల్లల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ఈ ఏడాదిలో 157 మంది గుడుంబా తయారీ మానేసిన వారిని గుర్తించి 63 మందికి ఆటోలు, 67 మందికి గొర్రెల యూనిట్లు, 26 మంది డెయిరీ పథకం క్రింద గేదెలు ఇచ్చామన్నారు.

వైద్యరంగంలో మెరుగైన ఫలితాలు..

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల శాతాన్ని 22 నుంచి 60కి పెంచాం. కొత్త ఏడాది మార్చికల్లా 75శాతానికి చేరుస్తాం. పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్లో ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేయిస్తున్నాం. 2025 కల్లా జిల్లాను టీబీ రహిత జిల్లాగా మారుస్తాం. ఉపాధిహామీలో భాగంగా 57,930 పనులను గుర్తించి 60.57లక్షల పనిదినాలు కల్పించామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 2లక్షల 52వేల మంది కూలీ పనులకు వెళ్తున్నారని, జిల్లాలో 2లక్షలకు పైగా మరుగుదొడ్లు పూర్తి చేసి ఓడీఎఫ్‌గా ప్రకటించామన్నారు. జిల్లాలో 23,495 మహిళా సంఘాలున్నాయని, బ్యాంకు లింకేజీ పథకం ద్వారా 418 కోట్ల రుణాలు అందించాలన్న లక్ష్యానికి 50శాతంకు పైగా పూర్తి చేశామన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా 7,764 మంది లబ్దిదారులకు రూ.40కోట్లు అందించాం. అలాగే షాదీ ముభారక్ పథకం క్రింద 1,244 మంది లబ్దిదారులకు గాను రూ.9కోట్ల వరకు ఖర్చు చేశామన్నారు.

'ఈ పాస్' సక్సెస్

జిల్లాలో 751 రేషన్ దుకాణాల్లో ఈపాస్ విధానాన్ని అమలుచేసి లబ్దిదారుల వేలిముద్రల ద్వారా అర్హులకు రేషన్ అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం 3లక్షల 72వేలకు పైగా రేషన్ కార్డులుండగా, బయోమెట్రిక్ ఫలితంగా 27వేల మంది రేషన్ తీసుకోవడం లేదు. ప్రభుత్వానికి రూ.2కోట్లు ఆదా అయ్యాయన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు మంజూర య్యాయని బీసీ పాఠశాల గురుకులాలు ఐదు, మైనారిటీ పాఠశా ల గురుకులాలు 12 మంజూరు చేసింది. ఒక్కో గురుకులంలో 300 మంది విద్యనభ్యసిస్తూ అక్కడే వసతి పొందుతున్నారు.

వేగంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం..

జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాల్లో గతంలో కంటే వేగం పెరిగింది. ఇప్పటికే కోటగిరి మండలం దోమలెడ్గిలో 40 ఇండ్లు పూర్తి కాగా, అక్బర్‌నగర్‌లో 40 ఇళ్లు పూర్తి కావస్తున్నాయి. నగరం లో 1500 ఇండ్లతో పాటు అదనంగా 1000 ఇండ్లు మంజూరయ్యాయి. కొత్త ఏడాదిలో వీటన్నింటినీ పూర్తి చేస్తాం. కొత్త ఏడాదిలో అందరికీ ఇళ్లు అందిస్తాం.

బాలికల వసతి గృహంలో సీసీ కెమెరాలు

- నిరసన వ్యక్తం చేసిన విద్యార్థినులు
- క్యాంపస్‌లో ర్యాలీ, ఆందోళన

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ బాలికల వసతి గృహంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై విద్యార్థినులు నిరసన వ్యక్తం చేశారు. మెస్ సక్రమంగా నిర్వహించడం లేదని, వార్డెన్ అందుబాటులో ఉండటం లేదని విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బాలికల వసతి గృహానికి తాళంవేసి అందోళన చేపట్టారు. వసతి గృహం ఎదుట బైటాయించి వీసీ, వార్డెర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా తరలివచ్చి క్యాంపస్ ప్రధాన కూడలిలోని సెంట్రల్ లైటింగ్ వద్ద నిరసన తెలిపారు. బాలికల హాస్టల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు వద్దని చెప్పినా ఏర్పాటు చేశారని విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లోని ప్రతి కారిడార్ (బ్లాక్) వద్ద, అలాగే స్నానపు గదులకు ఎదురుగా ఏర్పాటు చేశారని, విద్యార్థినులు స్నానాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. హాస్టల్ లో భోజనం, వంటకాలు సరిగా వండటం లేదని, నీ టి సమస్య ఉందని చెప్పినా వార్డెన్ స్రవంతి పట్టించుకోవడం లేదన్నారు. హాస్టల్‌లో పని చేస్తున్న నర్స్ అన్ని రకాల ఇబ్బందులకు ఒకే రకమైన మందు బిళ్లలు ఇస్తోందన్నారు. అత్యవసరానికి తప్ప అంబులెన్స్‌ను వాడుకోవద్దని ఆడపిల్లలకు ఎన్నోరకాల ఇబ్బందులుంటాయన్నారు. వీసీ ప్రొఫెసర్ సాంబయ్య హాస్టల్‌కు వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదన్నారు. హాస్టల్ కేర్‌టేకర్ పీరు వర్సిటీ ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. దీంతో వర్సిటీ చీఫ్ వార్డెన్ సాయిలు, బాయ్స్ హాస్టల్ వార్డెన్ అబ్దుల్ ఖవి, ఏఈ వినోద్‌లు క్యాంపస్‌కు చేరుకున్నారు. అందోళన చేస్తున్న విద్యార్థినులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. సీసీ కెమెరాలకు కనెక్షన్ ఇవ్వలేదని, అభ్యంతరమైతే వీసీ, రిజిస్ట్రార్‌లతో మాట్లాడి తీసివేయిస్తామని సాయిలు పేర్కొన్నారు. సమస్యలన్నింటినీ లిఖిత పూర్వకంగా ఇస్తే వీసీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆందోళన విరమించాలని, వీసీ, రిజిస్ట్రార్‌తో మాట్లాడి హాస్టల్ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని చీఫ్ వార్డెన్ హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు విద్యార్థినులు నిరసన విరమించారు.



బాలికల వసతి గృహం ఎదుట బైటాయించిన విద్యార్థినులు

ఒకే ఈతలో రెండు దూడలు



రుద్రూర్(వర్ని): రుద్రూర్ మండల కేంద్రంలో పార్వతి ప్రవీణ్‌కు చెందిన ఆవు ఒకే ఈతలో దూడలకు జన్మనిచ్చింది. ఏడాది చివరి రోజు కొత్తగా ఒక మగ, ఒక ఆడ దూడలు తమ ఇంట్లో జన్మించడం అదృష్టంగా భావిస్తున్నట్టు యాజమాని ప్రవీణ్ సంతోషం వ్యక్తం చేశారు.ఆవుతో దూడలు ఆరోగ్యంగా ఉన్నాయని ఆయన పేరొ ్కన్నారు.

బట్టి ప్యాకింగ్ కార్మికులకు పించన్లివ్వాలి

దోమకొండ(కామారెడ్డి): రాష్ట్రంలోని వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న బట్టి ప్యాకింగ్ కార్మికులకు, చాటన్ ఉద్యోగులకు ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో బీడీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 41వ జీవోను అమలు చేసి బీడీలపై జీఎస్‌టీని ఎత్తివేయాలని ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవానలి కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరపు ఎల్లయ్య, భిక్కనూర్, దోమకొండకు చెందిన యూనియన్ ప్రతినిధులు జగదీశ్, శివసాగర్, చక్రపాణి, రాములు, విజయ్, స్వామి, రాజు, పురుషోత్తం, నాగభూషణం, జీవన్ పాల్గొన్నారు.

గాండ్ల తేలికుల సంఘం నూతన కార్యవర్గం

ఎడపల్లి(బోధన్): మండలంలోని అశోక్‌సాగర్‌లో ఆదివారం గాండ్ల తేలిక సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా డి.జి.సాయన్న(నిజామాబాద్), ఉపాధ్యక్షుడిగా రవిశెట్టి సాయిలు(మంగళపాడ్), ప్రధాన కార్యదర్శిగా చౌడరపు సత్యనారాయణ(ముప్కాల్), కోశాధికారిగా రాసమల్ల మారుతి(రెంజల్,బోర్గాం), కార్యనిర్వహణ కార్యదర్శులుగా బి.రమేశ్(మంథర్న), పనిగెర హన్మాండ్లు(హుస్నా), కాసోల్ల లక్ష్మణ్(సాలూర), అధికార ప్రతినిధిగా బుదారి సాగర్(అర్గుల్), గౌరవ అధ్యక్షుడిగా గాండ్ల రాములు(నవీపేట), ముఖ్య సలహాదారులుగా మనిగెర సంజీవ్(రుద్రూర్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గాండ్ల తేలికల యువజన సంఘం కార్యవర్గం అధ్యక్షులుగా ఓంశంకర్(కంజర), ఉపాధ్యక్షులుగా కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా పవన్, అసోల్లముతన్న, కోశాధికారిగా లను ఏకగ్రీవంగా గాండ్ల తేలికులు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.



అశోక్‌సాగర్‌లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మీసేవ నిర్వాహకుడికి అవార్డు



దోమకొండ: రాష్ట్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు అనంతరం డిజిటల్ లావాదేవీల కోసం రూపొందించిన టీ వ్యాలెట్‌ను ప్రజల్లోకి విస్తరింపజేసినందుకు దోమకొండకు చెందిన మీ–సేవ నిర్వాహకులు పోతు రాజిరెడ్డికి అవార్డును అందించారు. హైదరాబాద్‌లోని జెఎన్‌టీయూలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాజిరెడ్డికి మీసేవ కమిషనర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నగదుతో పాటు ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ప్రవీన్, సీఎస్‌సీ కోఆర్డినేటర్ రమేశ్, డీఎం బైరవప్రసాద్ ఉన్నారు.

కనులపండువగా అయ్యప్ప శోభాయాత్ర

వైభవంగా సహస్ర కలశాభిషేకం


తిరువాభరణాలను ఊరేగిస్తున్న స్వాములు


సహస్ర కలశాభిషేకం చేస్తున్న దృశ్యం

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): కామారెడ్డి అయ్యప్పస్వామి దేవాలయ 28వ మండల పూజ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి తిరువాభరణాలను సింగారి మేళంతో ఊరేగించి ఆలయం వరకు తీసుకువచ్చి స్వామివారికి అలంకరించారు. ఉదయం సుప్రభాతంతో ప్రారంభమై గణపతిహోమం, ఉషాపూజ, తిరువాభరణంఊరేగింపు కన్నుల పండుగ జరిగింది. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు చీల ప్రభాకర్ గురు స్వామి ఇంటి నుంచి ఆలయ వరకు సింగారిమేళం, నృత్యాలతో ఆభరణాలను అలంకరించిన పెట్టెల్లో తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాల నర్సింగ్‌రావు, మడిశెట్టి వెంకటేశం, పార్శి శ్రీనివాస్, పార్శి శ్రీధర్ తదితరులు తిరువాభరణల సేవలో పాల్గొన్నారు. విశేష ఆభరణాలతో స్వామివారిని అలంకరించి పూర్ణాహుతి, సర్వబలి, హారతి, పడిహారతి, ఉత్సవాలతో పాటు సహస్ర కలాభిషేకం, సాయంత్రం దీపాలంకరణ పూజ నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్పస్వాములు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సోమవారం సోమవారం ఉదయం ధ్వజ ఆవరోహణముతో 28వ మండల పూజ మహోత్సవాలు ముగుస్తాయి.

వాసవి క్లబ్ జిల్లా కోశాధికారిగా బాశెట్టి నాగేశ్వర్



దోమకొండ(కామారెడ్డి): వాసవిక్లబ్ జిల్లా కోశాధికారిగా బీబీపేటకు చెందిన బాశెట్టి నాగేశ్వర్‌ను నియమించారు. ప్రస్తుతం ఆయన వాసవిక్లబ్ దోమకొండ మండల అధ్యక్షుడితో పాటు నేత్రదాన కమిటీ చైర్మన్‌గా పనిచేస్తున్నారు. 25ఏళ్లుగా ఆయన వాసవి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ మేరకు క్లబ్ గవర్నర్ విశ్వనాథన్ శ్రీనివాస్ ఆయనను నియమిస్తూ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడారు. వాసవి క్లబ్ ప్రతినిధులు యాద నాగేశ్వర్, ఉప్పల హరిధర్‌గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగరాజ్‌గౌడ్



కామారెడ్డి క్రైం(కామారెడ్డి): జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని బీబీపేట మండలం ఇస్సానగర్ గ్రామానికి చెందిన ఉప్పునూతుల నాగరాజ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 30న జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర మహాసభలు రాజన్న–సిరిసిల్లాలో జరిగాయి. రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

మొబైల్‌తో బోరుమోటారు ఆన్‌ఆఫ్..



సదాశివనగర్(ఎల్లారెడ్డి): రాత్రింబవళ్లు పొలం వద్దకు వెళ్లి బోరు మోటారు ఆన్ చేసి పంటకు నీళ్లు పారించే రోజులు పోయాయి. కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్నమైన టెక్నాలజీతో మొబైల్ ఫోన్ తోనే బోరుమోటారు ఆన్‌ఆఫ్ చేయడాన్ని సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన మైసొల్ల రాములు అనే రైతు ప్రారంభించారు. రాత్రి వేళలో కూడా ఇంటి వద్దే ఉండి బోరు నుంచి నీరు వస్తుందా లేదా..భూగర్భం నుంచి నీరు మోటారుకు వస్తుందా లేదా.. ఫ్యూజ్ వైర్ కరెక్ట్‌గా ఉందా.. అనే విషయాలను ఎప్పటికప్పుడు సెల్‌ఫోన్ ద్వారానే తెలుసుకునే విధంగా ఫోన్‌ను మోటారుకు అనుసంధానం చేసుకున్నారు. దీంతో రైతులు నేరుగా పొలం వద్దకు వెళ్లకున్నా రాత్రి వేళలో తమ మొబైల్ ఫోన్‌తో బోరుమోటారును ఆన్ ఆఫ్ చేసుకోవచ్చంటున్నారు.

నెమలి అప్పగింత



ఎల్లారెడ్డి: ప్రమాదవశాత్తూ గాయపడ్డ జాతీయ పక్షి నెమలిని అటవీశాఖ సిబ్బందికి అప్పగించాడు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ఆటోడ్రైవర్ షాదుల్ పట్టణ శివారులోని సోమార్‌పేట బైపాస్‌రోడ్ వద్ద గాయాలతో కనిపించిన నెమలిని చూసిన షాదుల్ దానిని ఇంటికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం అటవీశాఖ రేంజ్ అధికారి రాధాకిషన్ , డిప్యూటీ రేంజ్ అధికారి రమేశ్‌కు అప్పగించారు.

సమస్యలపై పోరాటానికే టీమాస్ ఏర్పాటు



మాట్లాడుతున్న శివరాములు

దోమకొండ: జనం సమస్యలపై పోరాటానికి టీమాస్ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక(టీమాస్) జిల్లా కమిటీ సభ్యులు శివరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో టీమాస్ ఆవిర్భావ సభ కమిటీ సమావేశం ఏర్పాటు చేయగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అత్యధిక సంఖ్యలో ఉండగా రాజకీయ ఉద్యోగాల్లో మాత్రం అగ్రవర్ణాల వారు ఉన్నారన్నారు. ప్రజల సమస్యలపై పోరాటాలు చేయడానికి తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదికను ఏర్పాటు చేశామన్నారు. 113 సంఘాలతో కామారెడ్డి జిల్లాలో టీమాస్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు విద్యార్థులు, కార్మికులు అనేక పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జనవరిలో తమ సంఘం తరపున గ్రామాల్లో కమిటీలు వేస్తామన్నారు. ఈనెల 22న కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. సమావేశంలో టీమాస్ రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యుడు సిద్ధరాములు, జిల్లా సభ్యులు నాగరాపు ఎల్లయ్య, మండల ప్రతినిధులు అబ్రబోయిన స్వామి, రమేశ్, కొత్త రాజం, చంద్రమౌళి, జగదీష్, జబ్బర్, దాయద్, శంశు, చింతల రాములు, పోశయ్య, బండారు శంకర్, హరీష్, రాకేష్, భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానానికి రెండు నామినేషన్లు

టీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థుల నామినేషన్లు

నిజాంసాగర్(జుక్కల్): మద్నూర్ మండల కేంద్రంలోని ఎంపీటీసీ–2 స్థానానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవడంతో స్థానిక సమరం సందడి నెలకొంది. ఆదివారం టీఆర్‌ఎస్ తరపున బాలన్న, బీజేపీ తరపున కర్రెవార్ రాములు నామినేషన్ దాఖలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజుకు ఇరుపార్టీల అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై నాలుగు రోజులు కాగా ఇప్పటివరకు 2 నామినేషన్లు మాత్రమే దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పేర్కొన్నారు. ఇరుపార్టీల అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటి

డిచ్‌పల్లి: గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, వారిని పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటి, ఎన్‌దాసులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్‌పీఆర్ డిగ్రీ కళాశాలలో ఐఎఫ్‌టీయూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే గ్రామ పంచాయతీ వర్కర్స్‌ను పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సుప్రీం కోర్టు సైతం సమాన పనికి సమాన వేతనం అని ఉత్తర్వులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. స్వతంత్ర భారతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కొన్ని కార్మిక చట్టాలను ప్రధాని మోడీ సర్కార్ సవరిస్తూ కార్మికులకు నష్టం కలిగిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీబషీర్, సుంకరి శ్రీనివాస్, పి.రాజేశ్వర్, జేపీ గంగాధర్, రాజన్న, గంగారాం, రాజన్న, గంగవ్వ, డి.కిషన్, సాయినాథ్, రాందాస్, శ్యాంసన్, తదితరులు పాల్గొన్నారు.

సెపక్‌తక్రా జిల్లాజట్ల ఎంపిక


ఎంపికైన క్రీడాకారులు

నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్): సెపక్‌తక్రా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ విభాగంలో ఆదివారం రాష్ట్ర స్థాయికి జిల్లా జట్టును ఎంపిక చేశారు. అసోసియేషన్ చైర్మన్ కేశవేణు, జిల్లా కన్వీనర్ సంజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ మైదానంలో ఎంపికలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. జనవరి 6, 7 తేదీల్లో మంచిర్యాలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి టోర్నీలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొననున్నారు.

ఎంపికైన వారు వీరే..

పురుషుల విభాగం: శ్రీకాంత్, ఉదయ్‌కుమార్, విశాల్, రాజు, నవీన్, అభినవ్‌రెడ్డి

మహిళల విభాగం: సాయిశ్రీ, సోని, అనూష, దీప్తిరెడ్డి, జాన్సీ, అవనికా ఉన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలుచేయాలి



కామారెడ్డి క్రైం(కామారెడ్డి): ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు పర్చి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బాబూరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కర్షక్ బీఈడీ కళాశాలలో డీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపురావు మాట్లాడుతూ గత డీఎస్సీలో హిందీ విద్వాన్, ప్రవీన, మాధ్యమ, విశారద కోర్సులు చేసిన వారిని నియమించారన్నారు. కాబట్టి టీఆర్‌టీ కింద హిందీ పండిత విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవుళ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు బాలయ్య, శ్రీవాణి, కార్యదర్శులు సత్యనారాయణ, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌లో పతకాల పంట



నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్): రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ టోర్నీలో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభకనబర్చారు. డిసెంబర్ 29, 30తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులు అమూల్య(సిల్వర్), స్వాతి (రెండు రజత,కాంస్య), శ్వేత (సిల్వర్, రెండు కాంస్య), శ్రావ్య (సిల్వర్), అక్షర, అమూల్య కాంస్య పతకాలు సాధించారు.

ఇందుమూలంగా..



- చాటింగ్ రోజుల్లోనూ చాటింపు..
- ఇప్పటికీ పల్లెలో ఇదే సమాచార సాధనం
- ఆదరణ తగ్గని వైనం..

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. అంటూ పల్లెల్లో డప్పు కొట్టుకుంటూ ఓ వ్యక్తి కూడళ్లకు వస్తే చాలు ఏదో ముఖ్యమైన విషయం ఉందిరోయ్ అంటు ఓ చెవి ఆవైపు పడేస్తారు. హైటెక్ కాలంలో సమాచారమంతా సెల్‌ఫోన్, కంప్యూటర్ల ద్వారా చలామణి అవుతున్న ఈ రోజుల్లో పల్లెల్లో డప్పుతో చాటింపు కార్యక్రమానికి ఎలాంటి ఆదరణ తగ్గకపోవడం ఆశ్చర్యంగా కనిపిస్తోంది.

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : పూర్వకాలంలో పట్టణాల్లో అక్కడక్కడా డప్పుతో చాటింపు వేయించేవారు. కాలక్రమేణా టెక్నాలజీకి తగ్గట్టుగా డప్పుతో చాటింపు అనేది పట్టణాల్లో తగ్గిపోయింది. ఆధునిక టెక్నాలజీ పల్లెల్లోనూ పాకిపోయింది. ప్రతిఒక్కరి చేతుల్లో స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్ కారణంగా లోకాన్నంతా ఆ ఫోన్లలోనే చూసేస్తున్నారు మనోళ్లు. రోజుకు 16గంటల సమయం ఫోన్‌లోనే సమయం గడిపేవాళ్లు ఉన్నారు. అయినాకూడా ఈరోజుల్లోనూ డప్పు చాటింపు కార్యక్రమానికి పల్లెల్లో ఏమాత్రం ఆదరణ తగ్గలేదు.

అన్ని విషయాలు 'డప్పు'తోనే..


పల్లె డప్పు చప్పుడు వినిపిస్తే చాలు.. రేషన్ షాపులో బియ్యం చక్కెర ఇస్తున్నట్లున్నారు అని తెలసుకుంటారు. ఊళ్లల్లో రేషన్ కోట వచ్చింది రేపటి నుంచి పోస్తారట అని చెప్తూ ముందుకు సాగుతాడు చాటింపుదారుడు. గ్రామాలలో రేషన్ సరుల గురించే కాకుండా పండగల సమాచారం, అధికారుల పర్యటనలు ప్రభుత్వ పథకాలు ఇలా అన్ని విషయాలు డప్పు చాటింపు ద్వారానే తెలియజేస్తున్నారు. ఇంటి పన్నులు, విద్యుత్ పన్నుల చెల్లింపులు ఏ సమాచారం అయితేనేం వీధివీధిలో డప్పు దరువు మోగాల్సిందే. ఉదయం 7 గంటలకు సాయంత్రం 7 గంటలకు రెండు సార్లు చాటింపు ద్వారా గ్రామంలో ప్రతి వీధికి తిరుతుగూ సమాచారంను చేరవేస్తారు. కొంత మంది వివిధ పనుల మీద ఉదయం 6గంటలకే ఇంటి నుంచి బయలుదేరుతారు. ఇలాంటి వారి గురించి రాత్రి పూట మరో మారు చాటింపు చేసి సమాచారం ఇస్తారు.

ఆరకొర భత్యమే..

డప్పు చాటింపు చేసేవారికి భత్యం మాత్రం ఆరకోరగానే ఉంటుంది. కొన్ని గ్రామాలలో రూ.20 నుంచి 50 వరకు పెద్ద గ్రామాలలో 50 నుంచి 100 వరకు రెండు సార్లు చాటింపుకు కలిపి ఇస్తారు. సోషల్‌మీడియా ప్రభావం ఎంత పెరిగిన గ్రామాల్లో ఇప్పటికి డప్పు చాటింపుకు ఆదరణ తగ్గలేదు. అధికారులు చెప్పిన సమాచారాన్ని తూచా తప్పకుండా డప్పు ద్వారా వారు ప్రజలకు చేరవేస్తున్నప్పటికీ వారి జీతభత్యాలు అధ్వానంగా ఉంటాయి. పురాతన కాలం నుంచి కుల వృత్తిగా సమాచారంను ప్రజలకు అందజేస్తోన్న చాటింపు కార్మికులకు ప్రభుత్వం నెలనెల వేతనం ఇస్తే వారి వృత్తిని కాపాడినవారవుతారు.

పదిహేనేండ్ల సంది కొడ్తున్నా..

పదిహేనేండ్ల సంది డప్పు కొట్టుకుంట ఊర్ల సమాచారం ఇస్తున్నా. అన్ని గల్లీలల్లకు పోయి సమాచారం చెప్పి అస్తా. కాని జీతం మాత్రం తక్కువుంటది. గతంల రూ.30 నుంచి రూ.50 ఇస్తుండె. ఇప్పుడు డప్పు కొట్టిన రోజు మాత్రం రూ.100 ఇస్తున్నారు. అధికారులు చెప్పిన సమాచారం మొత్తం చెప్తున్నం కాని. మా గోడు ఒల్లు పట్టించుకోరు. ప్రభుత్వమే మాకు నెలనెలా జీతమిస్తె మంచిగుంటది. – ముసానిగల్ల నారాయణ, రామారెడ్డి



ఎన్నో తీపి కబుర్లు.. కొన్ని చేదు జ్ఞాపకాలు.. 2017లో అన్నీ ఉన్నాయి.. స్ఫూర్తి పొందే కబుర్లు చెప్పింది. సవాళ్లను ఎదిరంచాలనే ధైర్యం చూపింది. 2017లో చివరి సూర్తాస్తమయిది.. కొత్త ఉత్తేజంతో 2018 స్వాగతం పలకమని చెబుతోందీ చిత్రం.
– సాక్షి, ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



భద్రతపై మరింత దృష్టి

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): బంగారు తెలంగాణలో భాగంగా జిల్లా మరితం అభివృద్ధి చెందాలి. రాష్ట్రంలో, జిల్లాలో ఎలాంటి అలజడులు, అశాంతి లేకుండా ఉండేందుకు పోలీసుశాఖ కృషి చేస్తోంది. పోలీసు శాఖ నేరాల అదుపులో పటిష్టంగా పనిచేస్తోంది. భవిష్యత్తులో మరింత దృష్టిపెడతాం. జిల్లా అభివృద్ధి చెందాలంటే ముందుగా శాంతిభద్రతలు చాలా ముఖ్యం. ప్రజలందరూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసులకు సహకరించాలి. జిల్లా ప్రజలకు పోలీస్‌శాఖ తరపున కొత్త సంవత్సరం శుభాకాంక్షలు. – కార్తికేయ, నిజామాబాద్ సీపీ











2018లో
అంతా మంచే
జరగాలని, నూతనోత్సాహంతో
మరిన్ని విజయాలు తమ సొంతమవ్వాలనే
అకాంక్షతో ప్రజలు 2018కు ఉరకలెత్తే ఉత్సా
హంతో స్వాగతం పలికారు. 2017కు ఘనం
వీడ్కోలు చెప్పారు. యువకులు బంగ్లాలపై డీజే
పెట్టి తీన్‌మార్ స్టెప్పులేశారు. కొన్ని కళాశాలల
ప్రత్యేక కార్యక్రమాల నిర్వహించారు. కేక్‌లు క
చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసు
కున్నారు. మద్యం దుకాణాలు 'ఫుల్'గా
కనిపించాయి.

కొంగొత్త ఆశలతో..

- నిరుద్యోగులు ఉద్యోగాల కోసం
- కార్మికులు వేతనాల కోసం..
- కొత్త ఏడాది వైపు ఎదురుచూపు..

కామారెడ్డి: కాలగమనంలో మరో సంవత్సరం కనుమరుగు.. కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి తొలిఅడుగు.. నూతన సంవత్సరంలో కొత్త ఆశలు, ఆశయాలను సాధించుకొనేందుకు ప్రతి ఒక్కరూఆరాటపడుతున్నారు. 2017లో జరిగిన మంచీచెడులను బేరీజు వేసుకుంటూ కొత్త ఏడాదిలో కొంగొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్లేందుకు ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. గతం ఎలాగున్నా ఈ ఏడాది అంతా మంచే జరగాలని, తమ జీవితాల్లో మరిన్ని సుఖషాంతులు వెల్లివిరియాలని కోరుకుంటూ కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు సిద్ధం అవుతున్నారు.

కొలువుల కోసం పోరాటం..

తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ ద్వారా భారీగా నోటిఫికేషన్లు వస్తాయని నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకుని ముందుకు కదిలారు. కాని ఆశించినంత వారికి ప్రోత్సాహం లభించలేదు. అలాగే టీఆర్‌టీ పేరుతో ఉపాధ్యాయులు ఉద్యోగాల భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వేసినప్పటికీ పోస్టులు బాగున్నా కొన్నింటినే భర్తీ చేస్తున్నారనే అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉంది. కొత్త సంవత్సరంలోనైనా పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలని నిరుద్యోగులు కోరుకుంటున్నారు.

బీడీ పరిశ్రమే జీవితం..

జిల్లాలో చాలామంది మహిళలు కేవలం బీడీ పరిశ్రమ పైనే తమ జీవితాలు వెళ్లదీస్తున్నారు. యాజమాన్యాలు మాత్రం పనిదినాలు తగ్గిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేశాయి. జీవనభృతి పేరుతో కొందరిని ఆదుకున్నా, మెజారిటీ కార్మికులకు అన్యాయం జరిగిందని చెప్పొచ్చు. బోధన్ చక్కెర కర్మాగారాన్ని ప్రభుత్వం తమ చేతిలోకి తీసుకోవాలనే డిమాండ్ ఇప్పటికీ కార్మికులకు తీరని కోరికగా మిలిగిపోయింది. అలాగే మున్సిపల్ కార్మికులు ఇలా ఎందరో కొత్త సంవత్సరంలోనైనా తమ బతుకుల్లో వెలుగులు రావాలని ఎదురుచూ







లోకంలోకి.. 2018

- హోరెత్తిన కొత్త ఏడాది స్వాగత వేడుకలు
- చిందేసిన యువతీయువకులు
- జోరుగా మద్యం అమ్మకాలు
- బందోబస్తు నిర్వహించిన పోలీసులు

నిజామాబాద్‌కల్చరల్ (నిజామాబాద్‌అర్బన్):

ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు జిల్లా వ్యాప్తంగా 2017కు ముగింపు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలు తూ యువతీయువకులు చిన్నారులు ఆనం గా గడిపారు. అర్ధరాత్రి 12 గంటలు గానే యువత కేక్ కట్ చేసి హంగామా రు. కొత్త ఏడాదికి గ్రాండ్‌గా వెల్‌కమ్ ప్పారు. కొందరు యువకులు బైక్‌లపై గుతూ హ్యాపీ న్యూ ఈయర్ అంటూ దడి చేశారు. డిసెంబర్ 31వ తేదీ ఆది రం రావడం కూడా జోష్‌కు కారణమైంది.



న్‌వేజ్ వంటకాలకు భలే గిరాకీ

న్‌వెజ్ వంటకాలకు ఎక్కడలేని గిరాకీ ఏర్ప ది. హైదరాబాద్ స్పెషల్ బిర్యాని, చికెన్ వెరైటీలు, వెజ్ బిర్యానీలకు డిమాండ్ పెరిగింది. కేక్‌ల అమ్మకాలు జోరుగా సాగాయి. నగరంలోని హైదరాబాద్‌రోడ్డులో ఓ మూడు నక్షత్రాల హోటల్‌లో న్యూ ఈయర్ ధమాకా పేరుతో జంటలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగర్ శ్రీధర్ పాటలతో ఉర్రూతలూగించారు. డ్యాన్సర్లు హంగామా చేశారు. కాకతీయ కళాశాలలో విద్యార్థినులు నృత్యాలు చేసి న్యూ ఈయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

వ్యవసాయ రంగానికి 2017 మైలురాయి



ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖ సంతోషాలు కలగాలి. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలి. జిల్లా ప్రజలకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలంగాణ వ్యవసాయ రంగానికి 2017 ఒక మైలురాయి. దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్ర రైతులకు ముందస్తు పెట్టుబడిగా ఎకరానికి రూ.4వేలను 2017లోనే ప్రకటించింది. 1932 తర్వాత 86 ఏళ్లకు నేడు మళ్లీ ఆ స్థాయిలో భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాం. అదే విధంగా ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీ కూడా 2017లోనే. నిజాంసాగర్ నిండి లక్షలాది మంది రైతుల ముఖాల్లో చిరునవ్వు నింపింది. రూ.1200కోట్ల పంట దిగుబడులు రానున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు లభించాయి. 2018లో ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటితో నిజాంసాగర్ ఆయకట్టులోని 2.10లక్షల ఎకరాల ఆయకట్టుకు ఏటా రెండు పంటలకు నీరందిస్తూ, ఉభయ జిల్లాల భూములను సస్యశామలం చేస్తాం.

– పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

కొత్త విజయాలు చేకూరాలి..



నిజామాబాద్ అర్బన్ : ఈ కొత్త సంవత్సరం అందరికీ విజయాలు చేకూరాలి. మరిన్ని విజయాలు సాధించాలి. జిల్లప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి. వివిధ రంగాల్లో ఉన్న వారికి ఈ ఏడాది గుర్తుండిపోయే విధంగా విజయాలు సొంతం కావాలి. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– ఎంపీ కల్వకుంట్ల కవిత










అంతా ఆన్‌లైన్‌లోనే..

- గ్రీటింగ్ కార్డ్స్‌ను మరిచేపోయారు..
- శుభాకాంక్షలన్నీ సెల్‌లోనే..
- వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌మయం

వేగంగా దూసుకుపోతున్న ఈ టెక్నాలజీ యుగంలో గ్రీటింగ్‌కార్డులకు లం చెల్లిపోయింది.. కొన్నేళ్లక్రితం కొత్త సంవత్సరం వచ్చిందంటే చాలు టింగ్ కార్డుల దుకాణాల వైపు పరుగులు తీసేవారు. పదిరోజుల ముందే ప్రాంతాలకు కార్డులను పోస్ట్ చేసేవారు. అలాగే ఏదైనా పండుగలకు కూ కాంక్షలు తెలిపేందుకు కార్డులనే వాడేవారు. కాలం మారింది. అంతా , ఫేస్‌బుక్ రోజులు నడుస్తున్నాయి. దీంతో గ్రీటింగ్ కార్డులకు ఆదరణ యింది. సె ల్ లేనిదే లోకం లేదు.. సెకన్లలో సమాచారాన్ని చేరవేసేం మ్మస్, ఫేస్‌బుక్, వాట్సప్, స్కైప్‌ల కాలం వచ్చేసింది. వాటిని కొనేవారు ర్డు కొని పంపించినా చూసేవారికి సమయం ఉండటం లేదన్నది నిజం.







విద్యుత్ కాంతులీనుతున్న ఇందూరు రైల్వేస్టేషన్ ప్రాంగణం

భిక్కనూరులో..



కాలువల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి యాసంగి పంటల సాగు కోసం కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. కాకతీయ కాలువ ద్వారా 5500 క్యూసెక్కులు, లక్ష్మి కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, సరస్వతి కాలువ ద్వారా 500 క్యూసెక్కులు, అలీసాగర్ గుత్ప ఎత్తిపోతల పథకాల ద్వారా 315 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091(90 టీఎంసీలు) అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్ట్‌లో 1076.60(43.7 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగుతుండడంతో మూడు టర్బయిన్ల ద్వారా 15 మెగావాట్ల విద్యుతుత్పత్తి జరుగుతుందని అధికారులు తెలిపారు.

లక్షా 37వేల 60టన్నుల క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని అడ్లూర్ఎల్లారెడ్డి వద్ద ఉన్న గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతుంది. శనివారం నాటికి లక్షా 37వేల 60 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావ్ తెలిపారు. పర్మిట్ల ఆధారంగా క్రషింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లాలో ఆరుగురికి పోలీస్ సేవాపతకాలు


ఏఆర్ ఎస్ఐ శేషుకుమార్


ఏఆర్ ఎస్ఐ గట్టయ్య


ఫైర్‌మెన్ కే. విఠల్

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖలో ఉత్తమ సేవలందించిన ఆరుగురికి పోలీస్ సేవాపతకాలు లభించాయి. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ త్రివేది జీవో నంబర్ 136 జారీ చేశారు. సేవా పతకాలు పొందిన వారిలో ఏఆర్ హెడ్‌క్వార్టర్‌కు చెందిన ఆర్ఎస్ఐలు టి. శేషుకుమార్, తాజిద్ హైమద్, గట్టయ్య, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు ఉన్నారు. దీంతోపాటు అగ్నిమాపక శాఖలో లీడింగ్ ఫైర్‌మెన్ విఠల్(గాంధారి), ఏసీబీ విభాగంలో కానిస్టేబుల్ గౌరారం సురేష్ ఉన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వీరికి సేవా పతకాలు లభించాయి. ఈ పతకాలు జనవరి 26న అందుకోబోతున్నారు.

వరి నాట్లకు కూలీల కొరత



రామారెడ్డి: మండలంలోని రెడ్డిపేట, మద్దికుంట, ఉప్పల్‌వాయి, రామారెడ్డి గ్రామాలలో రైతులు యాసంగిలో వరి పంట సాగుకే మొగ్గు చూపుతున్నారు. వరినాట్లకు కూలీల కొరత ఇబ్బందిగా మారింది. పొరుగూరిలో కూలీ ధర అధికంగా ఉండడంతో చుట్టు పక్కలకు చెందిన కూలీలు భీంగల్‌కు వెళ్లి కూలీ పని చేసుకుంటున్నారు. రైతులకు కూలీలు దొరక్క ఇబ్బందులతో పాటు వరి నాట్లు నెమ్మదిగా సాగుతున్నాయి.

‘సంజీవని’కే ఆపదొచ్చింది!

పల్లె రోగులకు వైద్యం సకాలంలో అందాలనే సదుద్దేశంతో దివంగత సీఎం వైఎస్సార్ 104 పేరుతో మొబైల్ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు. అయితే ఆయన ఆశయం నెరవేరకుండాపోతోంది. ఉమ్మడి జిల్లాకు కేటాయించిన వాహనాల్లో ఐదు మూలకే పరిమితమయ్యాయి. దీంతో గ్రామీణులకు వైద్యం అందకుండాపోతోంది.


ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మూలనపడ్డ 104 వాహనం

- మూలనపడ్డ 104 వాహనాలు
- మరమ్మతులు లేక శిథిలావస్థకు చేరిక
- రోగులకు అందని వైద్యసేవలు
- పట్టించుకోని జిల్లా అధికారులు
- నెరవేరని వైఎస్సార్ ఆశయం

నిజాంసాగర్(జుక్కల్): ‘పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం’ అందించాలన్న సంకల్పంతో దివంగత సీఎం వైఎస్సార్ 104 పేరుతో వైద్య సేవలను ప్రారంభించారు. అయితే ఆ సేవలకు సుస్తి చేసింది. ఆపదలో ఆదుకుంటున్న సంజీవునికే ఆపదొచ్చింది. వాహనాలు మూలనపడటంతో గ్రామీణులకు వైద్యసేవలు అందని ద్రాక్షగా మారుతున్నాయి. నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాల పరిధిలో పిట్లం, బిచ్కుంద, మద్నూర్, ఎల్లారెడ్డి, గాంధారి, దోమకొండ, మోర్తాడ్, ఆర్మూర్, బాల్కొండ, డిచ్‌పల్లి, నవీపేట్, కోటగిరి, వర్ని, ధర్పల్లిలో ఉన్న క్లస్టర్ ఆస్పత్రులకు 104 వాహనాలను కేటాయించారు. ఈ వాహనాలు ఆయా క్లస్టర్ ఆస్పత్రుల పరిధిలో ఉన్న గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించాలి. మందులివ్వాలి. ల్యాబ్‌టెక్నీషియన్, ఫార్మసిస్టు, పైలట్‌లు వాహనం వెంట ఉంటారు. ఒక్కొక్క నెలలో 24 రోజుల పాటు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు అక్కడే మందులను ఇవ్వాలి. కాని కొన్ని నెలల నుంచి వాహనాలకు సుస్తి చేయడంతో వైద్య సేవలు అందకుండాపోతున్నాయి.

అరకొరగా నిధుల కేటాయింపు..

ఉభయ జిల్లాల్లోని పలు చోట్ల 104 వాహనాలు పిట్లం, మద్నూర్, ఎల్లారెడ్డి, వర్ని, బాల్కొండ క్లస్టర్ల పరిధిలోని 5వాహనాలు మూలనపడ్డాయి. సద రు వాహనాలకు సకాలంలో మరమ్మతులు చేపట్టక శిథిలావస్థకు చేరుకున్నాయి. దాంతో ఆయా క్లస్టర్ల పరిధిలో 104 వైద్యసేవలు అంతంతగానే మారాయి. వాహనాల నిర్వహణ కో సం రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా నిధులు కేటాయిస్తుంది. దీంతో వాహనా లు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దీం తో 5 వాహనాల చక్రాలకు బంధం పడింది.

బైకులపై ఊరూరా సవారీ..

నెలనెలా పల్లెలకు వచ్చే 104 వాహనాలు మూలనపడటంతో గ్రామీణ రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదు. వైద్య శిబిరాల ద్వారా రోగులకు 7 రకాల వైద్యసేవలున్నాయి. బీపీ, షుగర్, అస్తమా, ఫిట్స్‌తో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్యసేవలు అందుతాయి. కొన్ని నెలలుగా బైకులను ఉపయోగిస్తున్నారు. వాటి ద్వారా గ్రామాల్లో సేవలను నామ్‌కే వాస్తేగా మారాయి. ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ బైకులపై సవారి చేస్తున్నారు. అయితే గ్రామాల్లోని రోగులకు మాత్రం సరైన సేవలను అందించలేక పోతున్నారు. వాహనాలు లేకుండా సిబ్బంది వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తుండటంతో రోగులు రావడం లేదు. రోగులకు కావాల్సిన మందులను ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంల వద్ద నిల్వ చేస్తున్నారు. అయితే దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులు అందడక ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారు.


వాహనం రాక కొన్ని నెల్లయ్యింది



ఎక్కువ రోజులుండే రోగాలకు సంబంధించిన వైద్య శిబిరాలు పెట్టడంలేదు. కొన్ని నెలలు కూడా గడిచాయి. 104 వాహనాలు తిరగక మందులు అందడం లేదు. కాళ్లు, కీళ్ల నొప్పుల మందుల కోసం పిట్లం ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తుంది.

– శంకర్, కిష్టాపూర్, పిట్లం మండలం

వైద్యశిబిరాల జాడనే లేదు..



104 వాహనాలు రాకపోవడంతో గ్రామాల్లో వైద్యశిబిరాల జాడ కరువైంది. బీపీ, షుగర్, అస్తమాకు సంబంధించిన మందులేవు. గోలిమింగితేనే జరనయం ఉంటుంది. కాని గోలీలు దొరకక్క ప్రైవేట్ దవాఖానాకు వెళ్లాల్సిన పరిస్థితి.

– పప్పుల విఠల్, తున్కిపల్లి

మరమ్మతులకు ప్రతిపాదనలు



మూలనపడ్డ వాహనాల మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించాం. గతంలో నిజామాబాద్ నుంచి మెకానికల్ వచ్చి బాగు చేసేవారు. కాని వాహనాలు కండిషన్‌లో లేనందున మరమ్మతులకు ఇబ్బందిగా మారింది. వాహనాలు లేకున్నా బైకులపై వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నాం. గ్రామాల్లోకి వెళితేనే వైద్యసేవల కోసం రోగులు వస్తారు.

–రవీందర్‌గౌడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, కామారెడ్డి

‘ఏకగ్రీవాల’కు మొండిచెయ్యి

మోర్తాడ్: సహకార సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గాలను ఎంపిక చేసినవాటికి నజరానా ప్రకటించిన ప్రభుత్వం ఆ మేరకు నిధులు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది. మరో నెలల్లో సొసైటీ పాలకవర్గాలకు పదవీ కా లం ముగిసిపోనుంది. అయినా ప్రోత్సాహక బహుమతి అందించడంలో ప్రభుత్వం మొండి చెయ్యి చూపుతోంది. దీంతో ఏకగ్రీవం పాలకవర్గాల సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. 2013లో జనవరి, ఫిబ్రవరి నెలల్లో సహకార సంఘాలకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలు ఏర్పాటయ్యాయి. అప్పట్లో సొసైటీలకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ప్రభుత్వం ఏకగ్రీవంగా పాలకవర్గాలను ఎంపిక చేస్తే అలా ఎంపికైన సంఘానికి రూ.2లక్షల నగదు బహుమతిని అందిస్తామని ప్రకటించింది.

ఉమ్మడి రాష్ట్రంలో ప్రోత్సాహం పెంపు

గతంలో ఏకగ్రీవ సంఘాలకు రూ.25వేల నగదు ప్రోత్సాహం అందించారు. అయితే ఈ నగదు బహుమతి మొత్తాన్ని ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పెంచింది. సహకార సంఘం డైరెక్టర్ల ఎంపిక ఏకగ్రీవంగా చేయడమే కాకుండా సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లను కూడా ఏకగ్రీవంగానే ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఇలా ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగితేనే ఆ సంఘానికి నజరానాను అందిస్తారు. ఉమ్మడి జిల్లాలో 142 సహకార సంఘాలు ఉండగా 24 సంఘాలకు పాలకవర్గాలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో సంఘానికి రూ.2లక్షల చొప్పున ఉమ్మడి జిల్లాలోని సంఘాలకు రూ.48లక్షల నగదు బహుమతిని అందించాల్సి ఉంది. సొసైటీల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఏకగ్రీవ సంఘాలకు నగదు బహుమతిని అందించాల్సి ఉంది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. 2014లో సాధారణ ఎన్నికల కారణంగా నగదు బహుమతి అందించడంలో కాలయాపన జరిగింది. అయితే 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగా సొసైటీల నజరానాపై ఒక ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఏకగ్రీవ సంఘాలకు నజరానా అందిస్తుందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికీ నజరానాను అందించేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేయలేదు.



అభివృద్ధికి అవకాశం..

సొసైటీలకు మరో రెండు నెలల్లో పదవీ కాలం ముగియనుంది. 2018 ఫిబ్రవరి నాలుగో తేదీతో సొసైటీల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిపోనుంది. ఇప్పటికీ నగదు ప్రోత్సాహం అందకపోవడంపై అసహనం వ్యక్తం అవుతోంది. సొసైటీలకు ఈ నజరానాలతో సంఘం పరిధిలో అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సహకార సంఘాలకు నగదు బహుమతిని అందించాలని పలువురు కోరుతున్నారు.

ఏకగ్రీవ సంఘాలు ఇవే..

సహకార ఎన్నికల్లో ఏకగ్రీవంగా పాలకవర్గాలను ఎంపిక చేసిన సంఘాలు ఉమ్మడి జిల్లాలో 24 ఉన్నాయి. అందులో తాళ్లరాంపూర్, ఏర్గట్ల, నిజామాబాద్, మెంట్రాజ్‌పల్లి, ఉమ్నాపూర్, రుద్రూర్, దూపల్లి, పెంటా కుర్దు, మినార్‌పల్లి, సంగెం, అన్సాన్‌పల్లి, జంగంపల్లి, ఆర్మూర్, ఫతేపూర్, పిప్రి, అంకాపూర్, బ్రాహ్మణ్‌పల్లి, కొలిప్యాక్, వేంపల్లి, పడిగెల్, కోనసముందర్, దేశాయిపేట్, వెల్లుట్ల, తూంపల్లి సొసైటీలకు ఏకగ్రీవంగా పాలకవర్గాలు ఎంపికయ్యాయి.

సొసైటీలకు అందని నజరానా

- రూ.2లక్షలు ప్రకటించిన ప్రభుత్వం
- నయాపైసా విదల్చని వైనం
- మరో నెలలో ముగియనున్న పదవీ కాలం

నజరానా అందించాలి




ఏకగ్రీవంగా పాలకవర్గాలను ఎంపిక చేసిన సొసైటీలకు నజరానా అందించాలి. మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తే ఏకగ్రీవంగా పాలకవర్గాలు ఏర్పాటు కావాలంటే నజరానా అందించడమే మార్గం. సొసైటీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగితే ఖర్చు తగ్గడంతో పాటు శాంతియుత వాతావరణం నె లకొంటుంది. ఎలాంటి వివాదం లేకుండా ఎన్నికలు జరుగుతాయి. నజరానా అందించి ప్రోత్సహించాలి.

–సోమ చిన్నగంగారెడ్డి, తాళ్లరాంపూర్ సొసైటీ చైర్మన్



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.



పట్టాలెక్కని పల్లె ప్రగతి


నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్‌ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

కేటాయింపులు ఉన్నా..

రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..


హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..

రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుక బడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజీపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంట లో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



రేపటి నుంచి గ్రామసభలు

కామారెడ్డి రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఈఓపీఆర్‌డీ నాగేశ్వర్ తెలిపారు. 2న చిన్నమల్లారెడ్డి, నర్సన్నపల్లి, తిమ్మక్‌పల్లి, అడ్లూర్, 3న పాతరాజంపేట, రామేశ్వర్‌పల్లి, లింగాయిపల్లి, గర్గుల్, 4న దేవునిపల్లి, సరంపల్లి, శాబ్దిపూర్, 5న క్యాసంపల్లి, లింగాపూర్, గూడెం, 6న ఇస్రోజివాడి, టేక్రియాల్, ఉగ్రవాయి గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు ఉంటాయని తెలిపారు. గ్రామసభలకు పాలకవర్గ సభ్యులు, అధికారులు హాజరుకావాలన్నారు. ప్రజలు సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



భిక్కనూరు: మండలంలోని రైల్వేస్టేషన్ గ్రామానికి చెందిన కయల్‌కర్ ప్రభాకర్‌ను ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ ఆదివారం పరామర్శించారు. ప్రభాకర్ భార్య శశిరేఖ ఈనెల 25న మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్ ఆదివారం ప్రభాకర్ ఇంటికి వచ్చి పరామర్శించారు. జెడ్పీటీసీ నందరమేశ్, గంద్ర మధుసుదన్, భిక్కనూరు సర్పంచ్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

బీబీపేట: జనగామ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బోదాసు అంజయ్య భార్య అయిన నర్సవ్వ (50) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జెడ్పీటీసీ గంద్ర మదుసుదన్ రావు, యాడారం గ్రామ సర్పంచ్ వెంకటేశం, బీబీపేట సర్పంచ్ గాడి లింగం పార్టీ నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు కరాటే పోటీలు



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన కరాటే, కుంఫ్‌పోటీల్లో కొండాపూర్ ఉన్నత పాఠశాల బ్రిల్లియంట్‌హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కరాటే మాస్టర్ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో బెల్టు పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మల్లికార్జున్, లక్ష్మిపతి, అశోక్, హరీష్, జిమ్‌కోచ్ రమేశ్, నరేష్ బ్రిల్లియంట్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతిగౌడ్, కొండాపూర్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొని కరాటే పోటీలు నిర్వహిస్తున్న బ్లాక్‌బెల్టు మాస్టార్ విజయ్‌కుమార్, షాబొద్దిన్‌లను ప్రశంసించారు. విజేతలకు ధృవపత్రాలు, బెల్టులను బహుకరించారు.

More transpiration leads more rainfall



Sura Satyanarayana

10th Class Special
Biology (EM)

TRANSPORTATION THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions would you suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1	2) 4	3) 3	4) 3	5) 2	6) 4
7) 2	8) 2	9) 2	10) 1	11) 3	12) 2
13) 1	14) 2	15) 3	16) 1	17) 1	18) 1
19) 2	20) 3	21) 1			

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల　బి) ప్రమాదం
   సి) సముద్రం　డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్　బి) ఫ్రెంచ్
    సి) లాటిన్　డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు　బి) S తరంగాలు
    సి) M తరంగాలు　డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు　బి) S తరంగాలు
    సి) T తరంగాలు　డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు　సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యశీలా తరంగాలు

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు　డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు　బి) టొర్నెడొలు
    సి) సునామీలు　డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28　బి) అక్టోబర్ 29
    సి) మే 10　డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా)　డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005　బి) 2006
    సి) 2008　డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్　బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ　డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి　సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100　బి) 1000
    సి) 10　డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా　బి) టిప్
    సి) భోలా　డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం　బి) సునామీ
    సి) టొర్నెడొ　డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను　బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన　బి) 200 పైన
    సి) 300 పైన　డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ　బి) భూపాతం
    సి) వరదలు　డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ.　బి) కెనడా
    సి) బంగ్లాదేశ్　డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం　డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010　బి) 1990-2000
    సి) 2005-2015　డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా　బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో　డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్　బి) ఫ్యూజియామా
    సి) బారెన్　డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో　బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం　డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా　బి) కొలంబో
    సి) ఖాట్మండ్　డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక　సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		


గతంలో వచ్చిన ప్రశ్నలు


1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్　బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా　డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0　బి) 7.0
   సి) 8.0　డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు　బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు　డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు　బి) M తరంగాలు
   సి) L తరంగాలు　డి) P తరంగాలు

సమాధానాలు

1) బి　2) డి　3) బి　4) బి　5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?


గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.




సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాలు: 28

బాల కార్మికులకు విముక్తి లేదా?

- అటకెక్కిన విద్యాహక్కు చట్టం
- నామమాత్రపు చర్యలు తీసుకుంటున్న అధికారులు

బాల్కొండ:

బడిలో గడపాల్సిన బాల్యాన్ని పిల్లలు పనిలో గడుపుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో బాల కార్మికులకు విముక్తి కలగడం లేదు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో అనేక గ్రామాల్లో బాల కార్మికులు పనుల్లో మగ్గుతున్నారు. ప్రధానంగా గొర్రెలు, మేకల, గేదెల కాపారులుగా, దాబా హోటళ్లలో, ఇటుక బట్టీల్లో బాల కార్మికులు పనులు చేస్తున్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలు బడిలో ఉండాలని ప్రభుత్వం చట్టం చేసింది. అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యాహక్కు చట్టం అటకెక్కింది. బాల కార్మికులను పనిలో పెట్టుకునే ఒక్క యజమానిపై ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బాల కార్మికుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించలేదు. ఇలా అయితే బాల కార్మికు వ్యవస్థ ఎలా పోతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం బాలల దినోత్సవ వేడుకలను జరిపి చేతులు దులుపుకుంటుంది కానీ బాల కార్మికులను విముక్తి చేయడానికి ఎలాంటి నిబంధనలు పాటించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.



బోదేపల్లిలో గేదెలు కాస్తున్న బాలుడు



వెంచిర్యాల్‌లో గొర్రెలను మేతకు తీసుకెళ్తున్న బాలుడు

వలస పిల్లలే అధికం..

బాలకార్మికులుగా వలస పిల్లలే అధికంగా ఉంటారు. అలాంటి కుటుంబాల నుంచి పిల్లలను గొర్రెలకు, మేకలు, గేదేలకు కాపారులుగా, దాబాల్లో, ఇటుక బట్టీల్లో పని చేయుటకు నియామిస్తారు. అలాంటి పేద కుటంబాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే కొంతైనా పరిస్థితి మారొచ్చు.

చర్యలు తీసుకుంటాం

బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. 14 ఏళ్ల దాటకుండా పిల్లలను పనుల్లోకి తీసుకుంటే ఆ యజమానులపై కేసులు నమోదు చేస్తాం. బడీఈడు పిల్లలు బడిలోనే ఉండాలి.
– రాజేశ్వర్, ఎంఈఓ, బాల్కొండ

'రైతురత్న' శివయ్య



శివయ్యకు రైతురత్న పురస్కారాన్ని అందజేస్తున్న మంత్రులు

నిజామాబాద్ అగ్రికల్చర్(నిజామాబాద్ అర్బన్): జిల్లాలోని బోధన్ మండలం హున్సా గ్రామానికి చెందిన యువ రైతు డీఎస్ శివయ్య 'రైతు రత్న' పురస్కారం అందుకున్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో ఆదివారం తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రైతులకు రైతురత్న పురస్కారాలు అందజేయడంతో పాటు సంఘం నూతన సంవత్సరం డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటెల రాజేందర్, హరీశ్‌రావులు శివయ్యకు రైతురత్న పురస్కారంతో పాటు డైరీని అదజేశారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన నలుగురు రైతులకు రైతు రత్న పురస్కారాలు అందజేశారని, అందులో తాను ఒక్కడిని కావడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో వ్యవసాయంలో మరిన్ని ఆధునిక పద్ధతులను పాటిస్తూ మంచి దిగుబడులను సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు. శివయ్యకు ఏఈఓ, ఏఓ ఉద్యోగం వచ్చినప్పటికీ వ్యవసాయంపై మక్కువతో ఉద్యోగాన్ని వదిలేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, యూనివర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బెలూన్లను తాకొద్దు

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గతేడాది నవంబర్ 15 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు హైడ్రోజన్ గ్యాస్‌తో నింపిన బెలూన్ ఫ్లైట్స్ (ఫ్యారషూట్స్) గాలిలోకి వదులుతున్నారని పోలీస్ కమిషనర్ కార్తికేయ ఒక ప్రకటనలో తెలిపారు. గాలిలోకి వదిలిన బెలూన్లు జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా దిగే అవకాశముందని, వాటిని చూసి ఆందోళనకు గురికావొద్దని, వాటిని తాకొద్దని ప్రజలకు సీపీ సూచించారు. బెలూన్లు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో లేదా అధికారులకు సమాచారమందించాలన్నారు. బెలూన్లు గ్రామీణ ప్రాంతాల్లో దిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.

మెనూను పట్టించుకునేదెవరు?



పిట్లం(జుక్కల్): మెనూ ప్రకారం భోజనం అందకపోవడంతో గురుకుల పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 173 మంది విద్యార్థులున్నారు. వీరికి మెనూ ప్రకారం మటన్, చికెన్ అందించాల్సి ఉండగా, ఆదివారం 10 కిలోల చికెన్, కేవలం 5 కిలోల మటన్‌తో భోజనం అందించారు. తమ పిల్లలకు సరైన భోజనం అందించడం లేదని గతంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీపీకి ఫిర్యాదు చేయగా ఆయన గురుకులాన్ని పరిశీలించి ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడంతో విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు.

విధులకు గైర్హాజరైతే తొలగిస్తాం

కామారెడ్డి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

ఎల్లారెడ్డి: విధులకు గైర్హాజరయ్యే వారిని నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని మైనారిటీ గురుకుల పాఠశాల సిబ్బందికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల, ఎస్టీ బాలికల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మైనారిటీ పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులు, వసతి, భోజనాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల మరుగుదొడ్లు, స్నానపు గదులను మరమ్మతులు చేయించి అవసరమైతే అదనపు నిర్మాణాలు చేపట్టాలని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభులింగంకు సూచించారు. హాస్టల్ మెస్‌కు సంబంధించిన సరుకులు, రికార్డుల నిర్వహణ అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఇరుకు గదులలో కొనసాగుతున్న గిరిజన బాలికల హాస్టల్‌ను పరిశీలించిన కలెక్టర్ తక్షణం హాస్టల్‌ను మరో చోటికి మార్చాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పాత భవనంలోకి మైనారిటీ గురుకులాన్ని తరలించి ఆ భవనంలో గిరిజన బాలికల హాస్టల్‌ను మార్చాలన్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం వారితో కలిసి భోజనంచేశారు.

26నుంచి కొత్త పాస్ పుస్తకాలు

జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిందని, ఈనెల 26 నుంచి కొత్త పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభిస్తామని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. జిల్లాలోని 206 గ్రామాల్లో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవేందర్ రెడ్డి, తహసీల్దార్ అంజయ్య, ఎంపీపీ నక్క గంగాధర్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు షేఖావత్‌అలీ, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు నచ్చే విధంగా పనిచేస్తాం

- పని పద్ధతుల్లో మార్పులు
- పక్కా ప్రణాళికతో ముందుకు
- శాంతిభద్రతల విషయంలో దేశంలో అగ్రభాగాన నిలుస్తాం
- డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



భవన నిర్మాణ వివరాలు తెలుసుకుంటున్న డీజీపీ

సాక్షి, కామారెడ్డి: పోలీసులు ప్రజల్లో భాగమని, ప్రజల సహకారంతో శాంతిభద్రతలను కాపాడి దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో డీజీపీ కామారెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సిటిజెన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్‌ను ప్రారంభించారు. జిల్లాపోలీసు అధికారులతో గంట పాటు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పోలీసు శాఖ ఎలా పనిచేయాలన్న అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం డీపీవోలోని కాన్ఫరెన్సు హాలులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా పోలీసు కార్యాలయాలతో పాటు కమిషనరేట్‌లు, పోలీసు స్టేషన్లలో ఒకే రకమైన, నాణ్యమైన సేవలందించేందుకు రాష్ట్రమంతా పర్యటిస్తూ అధికారులను సమాయత్తం చేస్తున్నామన్నారు. సేవల నాణ్యతకు ఎలా రేటింగ్ ఇస్తున్నార్న అంశంపై థర్డ్ పార్టీ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకోవడానికి కాల్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ప్రజలకు నచ్చే విధంగా పని పద్ధతుల్లో మార్పులు తీసుకువస్తున్నామన్నారు. టెక్నాలజీ వాడకం, ప్రజల భాగస్వామ్యాన్ని ఎలా పెంచుకోవాలన్న అంశాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు శిక్షణ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో అమలు చేసిన విధానాలు విజయవంతమై 40 శాతం హత్యలు తగ్గాయని, అందుకే రాష్ట్రమంతటా అదే విధానాన్ని అమలు చేసి నేరాలను నియంత్రిస్తున్నామన్నారు. పోలీసు అధికారులు ప్రతి రోజూ తమ పని తీరును బేరీజు వేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రమంతటా ఒకేరకమైన పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, అందులో భాగంగా సిటిజెన్ ఫ్రెండ్లీ సిస్టం అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉండటంతో ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు వస్తున్నాయని, అన్ని జిల్లాలకు పెట్టుబడులు రావాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర, కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతా తదితరులున్నారు.

జిల్లా కలెక్టర్ సహకారం అభినందనీయం

జిల్లాలో పోలీసు శాఖకు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. శాంతిభద్రతల విషయంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలకు కావలసిన సౌకర్యాలు కల్పించిన కలెక్టర్‌ను అభినందించారు. అన్ని ప్రభుత్వ శాఖలతో పోలీసు శాఖ కలిసి పనిచేస్తూ, సేవలను మెరుపరుచుకుంటోందన్నారు.

అధికారులకు దిశానిర్దేశం

సిటిజెన్ ఫీడ్‌బ్యాంక్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో డీజీపీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను ఎస్పీ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో మమేకం కావాలని, ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

ఎస్పీ శ్వేత పనితీరు భేష్

జిల్లా ఎస్పీ శ్వేత పనితీరు బాగుందని డీజీపీ అభినందించారు. ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న కార్యక్రమాలను ఆయన మెచ్చుకున్నారు. జిల్లాలో అమలవుతున్న సీసీటీఎన్ఎస్ విధానం, మోడల్ పోలీసు స్టేషన్, కుటుంబ స్నేహిత వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇక్కడ అమలవుతున్న కొన్ని విధానాలు రాష్ట్రంలోని మిగతా జిల్లాలకు ఆదర్శంగా ఉన్నాయన్నారు. జిల్లా ఎస్పీతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరును మెచ్చుకున్నారు.



కొత్తవి చేర్చరు.. పాతవి మార్చరు


ఆహార భద్రతకు తూట్లు
- నిత్యావసరాలకు నిరుపేదలు దూరం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- మీసేవల్లో దరఖాస్తుల తిరస్కరణ
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

బాన్సువాడ టౌన్:

ఆహార భద్రత కార్డుల్లో గల్లంతైన వారి పేర్లను తిగిరి చేర్చడం..కొత్తగా వివాహం చేసుకుని అత్తారింటికి వచ్చిన కోడళ్లు, కొత్త పిల్లల పేర్లు జోడించడం వంటి ప్రక్రియకు ఊసేలేదు. తహసీల్‌కు వెళ్తే మీ సేవ కేంద్రానికి వెళ్లాలని, అక్కడికి వెళ్తే మళ్లీ తహసీల్‌కు పంపిస్తున్నారు. దీంతో తమ గోడును ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితంగా నెలలు తరబడి తహసీల్, మీసేవా కేంద్రాల చుట్టూ బాధితులు తిరుగుతున్న పట్టించుకునేనాథుడే కరువయ్యారు. ఆహార భద్రత కార్డుల్లో కొత్త పేర్లు చేర్చాలని, గల్లంతైనవి జోడించాలని మీ సేవా కేంద్రాల్లో కొన్ని వందలాది మంది దరఖాస్తు చేసుకున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

నిబంధనలను కాదని..

బాన్సువాడ డివిజన్‌లో తొమ్మిది మండలాలు ఉన్నాయి. బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్, నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడప్‌గల్, బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ మండలాల్లో 199 రేషన్ దుకాణాలున్నాయి. ఇందులో 97,709 రేషన్ కార్డులు ఉన్నాయి. కాగా 91,492 ఆహార భద్రత కార్డులు, 5,817 అంత్యోదయ కార్డులున్నాయి. వీరికి ప్రతి నెల ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నారు. పుట్టిన పిల్లలను ఆర్నెళ్ల తర్వాత ఆధారు నమోదు చేసుకుని ఆ జీరాక్సుని ఆధారంగా మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే ఆ పేరును ఆహార భద్రత కార్డుల్లో చేర్చాలనే నిబంధన ఉంది. అనుకోకుండా పేరు గల్లంతైనా తిరిగి ఆ పేరును పునరుద్ధించి బియ్యం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బద్యత రెవెన్యూ అధికారులపై ఉంది. పౌర సరఫరాల శాఖకు జేసీకి వివరించి ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందే కార్డుల్లో కొత్తపేరు చేర్చాలన్నా.. తొలగించిన పేర్లను తిరిగి చేర్చాలన్నా వారిదే కీలకపాత్ర. రెవెన్యూ డివిజన్‌లోని ఆహార భద్రత కార్డుల్లో ఆధార్‌కార్డుల సంఖ్యలు, పునరుద్ధరణ కాలేదు. దీంతోపాటు లబిధదారుల పేర్లు గల్లంతయ్యాయి. కొత్తగా వివాహాలు చేసుకున్న అత్తారింటికి వచ్చిన కోడళ్ల పేర్లు, కొత్తగా పిల్లల పేర్లు ఇలా కార్డులల్లో చేర్చాలి. అయితే ఈ ప్రక్రియ కొనసాగడం లేదు. చాలా మంది బాధితులు తహసీల్, మీ సేవాకేంద్రాల చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నా వారికి పని కావడం లేదు.


APPLICATION FOR NEW FOOD SECURITY CARD RECEIPT
Within 30 working days from requested date

గత జనవరిలో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న స్లిప్

- పేర్ల చేర్పులకు మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు చేసుకున్న ఫారాలు తహసీల్ కార్యాలయానికి తీసుకెళ్తారు.
- దరఖాస్తు ఫారంపై స్థానిక వీఆర్వో, ఆర్ఐ, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్‌లు ధ్రువీకరించాల్సి ఉంటుంది.
- ధ్రువీకరించిన తర్వాత ఆన్‌లైన్ ద్వారా పౌర సరఫరాల శాఖకు చేరుతుంది.
- తహసీల్ కార్యాలయం నుంచి అందించన దరఖాస్తును వివరాలను పరిశీలించి ఆ పేరు చేర్పునకు ఆమోదం తెలుపుతారు.
- ఈ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేయాలి.
- అధికారుల నిర్లక్ష్యంతో నెలలు, ఏళ్లు గడుస్తున్నా దరఖాస్తులకు మోక్షం కలగడం లేదు.

మా ఇద్దరి పిల్లల పేర్లు లేవు..



నాకు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. ఏడాదిగా మా పేర్లు రేషన్ కార్డులో పిల్లల పేర్లు లేవని బియ్యం ఇవ్వడం లేదు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్న పేర్లు చేర్చడం లేదు. దయ చేసి మాకు సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలి.
–దత్తు, కోనాపూర్.

రెండేళ్లుగా తిరుగుతున్నా..



రేషన్ కార్డుల్లో పేరు చేర్చాలని రెండేళ్లుగా తహసీల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా. నాకు కుమారుడు పుట్టాడు. వాడికి బియ్యం వస్తున్నాయి. నాకు మాత్రం రావడం లేదు. దుకాణానికి వెళ్తే నీ పేరు రాలేదని అంటున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఎదురు చూడాలి.
–మోచి విజయ, బాన్సువాడ.

అవసరం తీరింది.. వృథాగా మారింది



బీర్కూర్: సహకార సంఘాలకు సరఫరా చేసిన పాడి క్లీనర్ యంత్రాలు పలుచోట్ల నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. మొన్నటి వరకు ఖరీఫ్ ధాన్యం శుద్ధి కోసం వినియోగించిన పాడి క్లీనర్ ప్రస్తుతం చించోలిలో వృథాగా మారింది. సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదు. పాడి క్లీనర్‌లను శుభ్రం చేసి భద్రపర్చాలని రైతులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

న్యూస్ బాక్స్

ఉగాదే మన పండుగ

పిట్లం: భారతీయ సంప్రదాయం ప్రకారం ఉగాదే మన పండుగ అని బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌రాజ్ అన్నారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఖగోళ శాస్త్రం ప్రకారం కూడా ఇది నిర్ధారణ అయిందని అన్నారు. హిందువుల కొత్త సంవత్సరం ఉగాదితో ప్రారంభమవుతుందన్నారు. సంస్కృతీ సంప్రదాయం, ఆరోగ్యం అందించే ఉగాది పచ్చడి సేవనంతోనే నూతన సంవత్సరం ఉగాదితో ప్రారంభమవుతుదన్నారు. ఆంగ్ల సంవత్సరం జనవరి ఒకటి అని, మన ఉగాదిలో ప్రకృతి కాలంలో మార్పు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.

24 గంటల విద్యుత్తుతో రైతులకు లబ్ధి

–దేశాయిపేట సొసైటీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ కొత్త సంవత్సరంలో రైతులకు 24 గంటలపాటు విద్యుత్తు సరఫరా చేయడం చారిత్రాత్మక నిర్ణయమని దేశాయిపేట సింగిల్ విండో చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ఈ పథకంతో , దీంతో రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులు, నిరుపేదలు, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి రైతుల కోసం ప్రవేశపెడుతున్న వినూత్న పథకాలు విప్లవాత్మకమన్నారు. సీఎం కేసీఆర్‌కు, మంత్రి పోచారంనకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 2019 నుంచి నిజాంసాగర్ ఆయకట్టు కింది పంట పొలాలకు 3 పంటలకు నీరందించడం, వచ్చే మే నుంచి ఎకరాకు రూ.4వేల చొప్పున పంపిణీ చేయడంపై భాస్కర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రెతుల సంక్షేమమే ధ్యేయంగా మంత్రి పోచారం పని చేస్తున్నారని, రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే రైతుల కోసం కృషి చేస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

స్వామియే శరణం అయ్యప్ప

- మార్మోగిన శరణు గోష
- వైభవంగా సామూహిక పూజ
- తరలివచ్చిన మాలధారులు





నిజాంసాగర్: స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. స్వామియే శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప నామస్మరణలతో శరణు గోష మార్మోగాయి. ఆదివారం మండలంలోని మహమ్మద్‌నగర్ గ్రామంలో జక్సానీ అనిల్ గుప్త అయ్యప్ప స్వామి సాముహిక పడిపూజ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలలు ధరించిన స్వాముల ఆటా పాటలు, భక్తులకు భజనలు, సంకీర్తనలతో అయ్యప్ప నామస్మరణలు మిన్నంటాయి. గణపతి, సుబ్రహ్మణ్యస్వామి పూజ, అయ్యప్ప పడిపూజ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య సాగాయి. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడారు. దేవుడి అనుగ్రహం లేనిదే ఏ కార్యాలు సిద్ధించవన్నారు. నేటి యువత అయ్యప్ప మాలలు ధరించి భక్తిమార్గంలో నడవడం అదృష్టమన్నారు. దైవభక్తిని అలవాటు చేసుకున్న వారికి దేవుడి అనుగ్రహం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ దేవుడిని పూజిస్తూ, మనసారా కొలువాలన్నారు. మణికంఠుడైన అయ్యప్పస్వామి పూజిస్తూ, మాలలు ధరించినవారికి జన్మ ధన్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు అమర్‌సింగ్, సంఘమేశ్వర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, వేదపండితుడు సంజీవ్‌రావ్ శర్మ, బ్రాహ్మణులు ప్రమోద్, అయ్యప్పస్వాములు అనిల్, అంబయ్య, శేఖర్‌గౌడ్‌తో పాటు పిట్లం, బాన్సువాడ, ఎల్లారెడ్డి మండలాల అయ్యప్ప స్వాములు భారీగా తరలివచ్చారు.

లోకల్ వాయిస్

అభివృద్ధి నిధులు కేటాయించాలి



బీర్కూర్: ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. నిధులు, విధులు లేక అభివృద్ధి కుంటుపడుతోంది. గ్రామాల్లో జరిగే అభివృద్ధి కావడంలేదు. ప్రతి గ్రామానికి ప్రతి ఏటా కనీసం రూ.25లక్షల వరకు అభివృద్ధి నిధులు కేటాయించి సహకరించాలి.
–సుధాకర్‌యాదవ్, బీర్కూర్ ఎంపీటీసీ–2

వెండితెర

బాన్సువాడ

ఎంసీఏ : మహేశ్వరి

2కం(టీస్ : వెంకటేశ్వర

11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

జవాన్ : పరమేశ్వరి(బిచ్కుంద)

జవాన్ : వెంకటేశ్వర(పిట్లం)

11.15, 2.15, 6.15, 9.15



దామరంచ శివారులో...

బీర్కూర్: కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లను బీటీ, సీసీ రోడ్లపై నడిపితే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నా ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు పెడచెవిన పెడుతున్నారు.



మండల కేంద్రంలో..

బంగారం లాంటి రోడ్డు బర్బాద్

Zone Guide

రేపు కంటి పరీక్షలు శిబిరం

బీర్కూర్: మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ప్రభుదాస్ పేర్కొన్నారు. బోధన్ లయన్స్ క్లబ్ సౌజన్యంతో పరిమిత ఫీజు తీసుకుని పరీక్షిస్తారన్నారు. ఒకవేళ మోతిబిందు ఉన్నట్లు నిర్ధారించబడితే ఉచిత ఆపరేషన్ కోసం బోధన్ లయన్స్ ఆస్పత్రికి తరలిస్తారని ఆయన తెలిపారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ



యాచకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

బాన్సువాడ టౌన్: పాఠశాలలో ఫైన్ రూపంలో వచ్చిన డబ్బులు జమ చేసి దుప్పట్లను కొనుగోలు చేసి యాచకులకు పంపిణీ చేశారు. పట్టణంలోని న్యూటన్స్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు తమ తరగతిలో ఫైన్ రూపంలో జమ చేసిన రూ.2 వేల డబ్బులతో దుప్పట్లను కొనుగోలు చేశారు. రోడ్డుపై చలికి గజగజ వణుకుతూ జీవనం కొనసాగిస్తున్న యాచకులకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహేందర్ మాట్లాడారు. విద్యార్థులు జమ చేసిన డబ్బులతో యాచకులకు దుప్పట్లు కొని ఇవ్వడం అభినందనీయమన్నారు. నూతన సంవత్సర వేడుకలను జరుపుకోకుండా మానవత్వంతో దుప్పట్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.

రెవెన్యూ రికార్డుల ఆన్‌లైన్



నిజాంసాగర్: రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన పూర్తవడంతో మాన్యువల్‌గా పహణీలు, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఆదివారం నిజాంసాగర్, మద్నూర్ మండలాల్లోని తహసీల్ కార్యాలయాల్లో వీఆర్వోలు పరిశీలించారు. మూడు నెలల నుంచి గ్రామాల వారీగా చేపట్టిన భూముల శుద్ధీకరణతో పాటు పహణీలను నమోదు చేస్తున్నారు. గ్రామాల్లో చేపట్టిన భూ ప్రక్షాళన రికార్డులను మండల అధికారులు దగ్గరుండి ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపరాదు

పిట్లం: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్వాగతం, మద్యం సేవించి వాహహనాలు నడుపరాదు అని ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ సంజీవ్‌రెడ్డి మాట్లాడారు. వాహనదారులు మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలన్నారు. మితి మీరిన వేగంతో వాహనాలు నడుపరాదని, అలా చేసి చాలా మంది ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాలు కష్టాల పాలవుతాయన్నారు. కార్యక్రమంలో క్లబ్ మండల అధ్యక్షుడు సంతోష్, లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్, మరగల వేణు, సంగప్ప, బెజుగం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు

బాన్సువాడ టౌన్: మండలంలోని బోర్లం క్యాంపులో ఆదివారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను మండల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జంగం గంగాధర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృషితో మండలంలోని బాన్సువాడ, బోర్లం, సోమేశ్వర్, దేశాయిపేట్, ఇబ్రహీంపేట్, కృష్ణానగర్ తండాలో పనులు చివరి దశలోకి వచ్చాయని అన్నారు. తాడ్కోల్ శివారులో 500 ఇళ్ల నిర్మాణాల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకులు ఎజాస్, నార్ల రవీందర్, బిట్ల రమేష్, ముఖీద్, బుల్లెట్‌రాజు, రూప్‌సింగ్ ఉన్నారు.



బోర్లం క్యాంపులో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న నాయకులు

గురుకులంలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

బీర్కూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర వసతీ గృహంలో ఆదివారం విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 100 మంది విద్యార్థులకు ఒక్కో జత ఇచ్చామని మరో జత రాగానే అందిస్తామని ప్రిన్సిపల్ వసంత్‌రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ఆధ్వర్యంలో పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లను విరాళంగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఎస్ఎంసీ చైర్మన్ మిర్జాపూర్ నారాగౌడ్, వైస్ చైర్మన్ కొల్లూర్ సాయిరాం, నాయకులు మల్లెల హన్మంతు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గురుకులానికి సీలింగ్ ఫ్యాన్లు అందిస్తున్న గ్రామస్తులు

రంగులకు భలే గిరాకీ

పిట్లం: నూతన సంవత్సరం సోమవారం 2018 ప్రారంభంతోపాటు, సంక్రాంతి పండుగ సమీపిస్తోంది. దీంతో ముగ్గుల రంగులకు భలే గిరాకీ ఏర్పడింది. మండల కేంద్రంలోని కిరాణ అండ్ జనరల్ షాపులు, బ్యాంగిల్ స్టోర్లలో ప్లాస్టిక్ కవర్లలో రంగులు ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. రంగుల దుకాణాలు ఏర్పాటు చేసి, కొందరు బండ్లపై రంగుల ప్యాకెట్లను పెట్టుకుని వీధుల్లో తిరుగుతూ రంగులను విక్రయిస్తున్నారు. రంగులు విక్రయిస్తున్న వ్యాపారస్తులు మాట్లాడుతూ మహిళలు రంగులను గత సంవత్సరం కంటే ఈ సారి ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థినులు ముగ్గుల రంగులకు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు పేర్కొన్నారు.



మహిళలకు రంగులు విక్రయిస్తున్న వ్యాపారస్తుడు

'ప్రైవేట్'లో ఫీజులు నియంత్రించాలి

నస్రుల్లాబాద్: ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హన్మాండ్లుయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నస్రుల్లాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు తిరుపతిరావు కమిషన్ వేసినా ఫీజులు పెంపు ఆగడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రం ఫీజులను ఏటేటా పెంచుకోవచ్చని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపును ఉపసంహరించుకోవాలని, తద్వారా విద్యారంగ సంక్షేమానికి పాటుపడాలన్నారు. సమావేశంలో విద్యార్థి నాయకులు పందిరి సాయి, సాయిరాం, కృష్ణ, శ్రీనివాస్, శ్రీకాంత్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

ఇంటర్వ్యూ

నాగేశ్
ఎంపీడీవో,
అంశం : మరుగుదొడ్లు



జుక్కల్: మండలంలోని అన్ని గ్రామాల్లో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎంపీడీవో నాగేష్ అన్నారు.

- మరుగుదొడ్ల నిర్మాణాలపై ఏ చర్యలు తీసుకుంటున్నారు?
- మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం విజయవంతమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రత్యేకంగా గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.
- మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది?
- మండలంలో 19 జీపీలు ఉన్నాయి. ఒక్కో జీపీలో 50 శాతం వరకు పనులు పూర్తయ్యాయి.
- ప్రజలకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించారా?
- గ్రామాల వారీగా సభలు ఏర్పాటు చేస్తున్నాం. గ్రామసభలో ఉపాధి కూలీలు, రైతులు, అన్ని శాఖల అధికారులు హాజరై ఆయా శాఖల పరిధిలో ఉన్న వారికి అవగాహన కల్పిస్తున్నాం.
- పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
- జీపీలో పారిశుధ్యంపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించేలా సూచిస్తున్నాం. నీటి సరఫరా చేసే పైపులైన్లు లీకేజీ లేకుండా చూస్తున్నాం. రహదారులపై మురికి గుంతలు లేకుండా, ప్రతి రోజు నీటి ట్యాంకులు శుభ్ర పర్చేలా చర్యలు తీసుకుంటున్నాం.
- ఉపాధి పనుల నిర్వహణపై ఏ చర్యలు చేపడుతున్నారు?
- ప్రస్తుతం గ్రామాల్లో కూలీలకు వ్యవసాయ పనులు ఉన్నాయి. దీంతో వారు పనులు కోరుకోవడం లేదు. గ్రామాల్లో పనులు కోరిన కూలీలకు పని కల్పిస్తాం. క్షేత్ర సహాయకుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి.



నూతన సంవత్సర శుభాకాంక్షలు

Advt. Spl. Feature

సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

సదాశివనగర్: మండల కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై నాగరాజు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వర్తక, వ్యాపార యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో దొంగ తనాల నివారణకు ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.

రేపు సర్టిఫికెట్ల పరిశీలన

నాగిరెడ్డిపేట: ఎల్లారెడ్డిలోని ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం అంగన్‌వాడి టీచర్, హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి తెలిపారు. నాగిరెడ్డిపేట గ్రామ పంచాయతి కార్యాలయంలో ఆదివారం అంగన్‌వాడ ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో ఆమె మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అనర్హులుంటే ఆదారాలతో ఎల్లారెడ్డిలోని తమ కార్యాలయంలో ఈనెల 5 లోగా ఫిర్యాదు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ నాగమణి

ఆశ్రమంలో ప్రత్యేక భజనలు

తాడ్వాయి: మండల కేంద్రంలోని శభరి మాత ఆశ్రమంలో శనివారం రాత్రి ప్రత్యేకంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. శబరి మాత ప్రతిమ, దివ్యసమాదిలను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, అదిలాబాద్, మెదక్, హైద్రాబాద్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. రాత్రిభగవన్నామ సంకీర్తనలతో భజనలు చేశారు.



విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఎల్లారెడ్డి: మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతిగృహ విద్యార్థినులకు యూనిఫామ్ డ్రెస్‌లను ఎంపీపీ నక్క గంగాధర్ పంపిణీ చేశారు. శనివారం రాత్రి హాస్టల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 88 మంది విద్యార్థినులకు రెండేసి జతల దుస్తులను అందజేస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ స్వప్న తెలిపారు. వైస్ ఎంపీపీ శ్రీనివాస్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

Advt. Spl. Feature



మరుగుదొడ్ల సామగ్రి పంపిణీ

లింగంపేట: భవానిపేట గ్రామంలో ఆదివారం సర్పంచ్ కమ్మరిపండరి మరుగుదొడ్ల పరికరాలను పంపిణీ చేశారు.వారం రోజుల్లో ఓడీఎఫ్ గ్రామంగా ఏర్పడాలని గ్రామస్థులను కోరారు. మరుగుదొడ్లు కట్టనివారికి పింఛన్లు, రేషన్, విద్యుత్, సంక్షేమ పథకాలు నిలిపివేస్తామన్నారు. ఉప సర్పంచ్ సత్యనారాయణ, మహేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాణాపూర్‌లో పల్లెనిద్ర

లింగంపేట: బాణాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఏఎస్సై బన్సి పల్లె నిద్రలో పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడారు. గ్రామస్తులు పోలీసులతో మమేకంగా మెలగాలన్నారు. యువత చెడువ్యసనాలకు బానిసలు కావద్దన్నారు. రాము, సాయిలు, లక్ష్మినారాయణ, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

















నూతన సంవత్సర శుభాకాంక్షలు

Advt. Spl. Feature



బైకుల వేలం

దోమకొండ: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం తహసీల్దార్ సాయిభుజంగ్‌రావ్ ఆధ్వర్యంలో బైక్‌లను వేలం వేశారు. 2017 సంవత్సరంలో వివిధ సంఘటనల్లో దొరికిన బైక్‌లను జిల్లా పోలీస్ అధికారుల అనుమతితో వేలం వేశారు. మాచారెడ్డికి చెందిన అమీద్ వేలం పాటలో రూ.18,500కు నాలుగు బైక్‌లను సొంతం చేసుకున్నారు. ఎస్సై నరేందర్, ఎఎస్సై నర్సింలు, హెడ్ కానిస్టేబుళు ఎల్లారెడ్డి, సిబ్బంది రవి తదితరులు ఉన్నారు.

3న భిక్కనూరులో..

భిక్కనూరు: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆచూకీ తెలియని వాహనాలను జనవరి 3న బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎస్సై రాజుగౌడ్ ఆదివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు తహసీల్దార్, ఎంపీఐల సమక్షంలో 21ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నామని వాహనాలు అవసరం ఉన్న వారు వేలం పాల్గొనాలని సూచించారు.







ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం సరంపల్లి గ్రామశివారులో ఆదివారం మొండి మైసమ్మ ఆలయ నిర్మాణ పనులను సర్పంచ్ ముల్క రాజు, దాతలు లద్దూరి క్రిష్ణయాదవ్, కోవూరి బాల్‌రాజ్, సిద్దిరాములు, ప్రారంభించారు. దాతలు మాట్లాడుతూ రూ.2 లక్షలతో ఆలయ స్లాబ్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అధ్యక్షుడు మామిండ్ల శేఖర్, మామిండ్ల సుధకర్, మామిండ్ల దశరథం, మామిండ్ల ముత్యం, సత్యనారాయణ, అంజయ్య, అంజన్‌కుమార్, ప్రభాకర్, రాములు, రాజారాం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.









ఆలయంలో పూజలు

మాచారెడ్డి: చుక్కాపూర్ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మిన్కూరి రాంరెడ్డి, కార్యనిర్వాహణాధికారి ప్రభు, అర్చకులు శ్రీనివాసచార్యులు, నర్సింహాచార్యులు, పరందామచార్యులు, సిబ్బంది లక్ష్మణ్, సంతోష్ ఉన్నారు.










ప్రోత్సాహకం పెంపుపై హర్షం

భిక్కనూరు: దివ్యాంగుల నేస్తం సీఎం కేసీఆర్ అని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులను వివాహంచేసుకుంటే ప్రోత్సాహకంగా రూ.లక్ష ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పుర్ర బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజమౌళి, నాయకులు పాల్గొన్నారు.





ఇందుమూలంగా..



- చాటింగ్ రోజుల్లోనూ చాటింపు..
- ఇప్పటికీ పల్లెలో ఇదే సమాచార సాధనం
- ఆదరణ తగ్గని వైనం..

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. అంటూ పల్లెల్లో డప్పు కొట్టుకుంటూ ఓ వ్యక్తి కూడళ్లకు వస్తే చాలు ఏదో ముఖ్యమైన విషయం ఉందిరోయ్ అంటు ఓ చెవి ఆవైపు పడేస్తారు. హైటెక్ కాలంలో సమాచారమంతా సెల్‌ఫోన్, కంప్యూటర్ల ద్వారా చలామణి అవుతున్న ఈ రోజుల్లో పల్లెల్లో డప్పుతో చాటింపు కార్యక్రమానికి ఎలాంటి ఆదరణ తగ్గకపోవడం ఆశ్చర్యంగా కనిపిస్తోంది.

రామారెడ్డి(ఎల్లారెడ్డి) :

పూర్వకాలంలో పట్టణాల్లో అక్కడక్కడా డప్పుతో చాటింపు వేయించేవారు. కాలక్రమేణా టెక్నాలజీకి తగ్గట్టుగా డప్పుతో చాటింపు అనేది పట్టణాల్లో తగ్గిపోయింది. ఆధునిక టెక్నాలజీ పల్లెల్లోనూ పాకిపోయింది. ప్రతిఒక్కరి చేతుల్లో స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్ కారణంగా లోకాన్నంతా ఆ ఫోన్లలోనే చూసేస్తున్నారు మనోళ్లు. రోజుకు 16గంటల సమయం ఫోన్‌లోనే సమయం గడిపేవాళ్లు ఉన్నారు. అయినాకూడా ఈరోజుల్లోనూ డప్పు చాటింపు కార్యక్రమానికి పల్లెల్లో ఏమాత్రం ఆదరణ తగ్గలేదు.

అన్ని విషయాలు 'డప్పు'తోనే..

పల్లె డప్పు చప్పుడు వినిపిస్తే చాలు.. రేషన్ షాపులో బియ్యం చక్కెర ఇస్తున్నట్లున్నారు అని తెలుసుకుంటారు. ఊళ్లల్లో రేషన్ కోట వచ్చింది రేపటి నుంచి పోస్తారట అని చెప్తూ ముందుకు సాగుతాడు చాటింపుదారుడు. గ్రామాలలో రేషన్ సరుల గురించే కాకుండా పండగల సమాచారం, అధికారుల పర్యటనలు ప్రభుత్వ పథకాలు ఇలా అన్ని విషయాలు డప్పు చాటింపు ద్వారానే తెలియజేస్తున్నారు. ఇంటి పన్నులు, విద్యుత్ పన్నుల చెల్లింపులు ఏ సమాచారం అయితేనేం వీధివీధిలో డప్పు దరువు మోగాల్సిందే. ఉదయం 7 గంటలకు సాయంత్రం 7 గంటలకు రెండు సార్లు చాటింపు ద్వారా గ్రామంలో ప్రతి వీధికి తిరుగూ సమాచారంను చేరవేస్తారు. కొంత మంది వివిధ పనుల మీద ఉదయం 6గంటలకే ఇంటి నుంచి బయలుదేరుతారు. ఇలాంటి వారి గురించి రాత్రి పూట మరో మారు చాటింపు చేసి సమాచారం ఇస్తారు.

ఆరకొర భత్యమే..

డప్పు చాటింపు చేసేవారికి భత్యం మాత్రం ఆరకొరగానే ఉంటుంది. కొన్ని గ్రామాలలో రూ.20 నుంచి 50 వరకు పెద్ద గ్రామాలలో 50 నుంచి 100 వరకు రెండు సార్లు చాటింపుకు కలిపి ఇస్తారు. సోషల్‌మీడియా ప్రభావం ఎంత పెరిగిన గ్రామాల్లో ఇప్పటికి డప్పు చాటింపుకు ఆదరణ తగ్గలేదు. అధికారులు చెప్పిన సమాచారాన్ని తూచా తప్పకుండా డప్పు ద్వారా వారు ప్రజలకు చేరవేస్తున్నప్పటికీ వారి జీతభత్యాలు అధ్వానంగా ఉంటాయి. పురాతన కాలం నుంచి కుల వృత్తిగా సమాచారంను ప్రజలకు అందజేస్తోన్న చాటింపు కార్మికులకు ప్రభుత్వం నెలనెల వేతనం ఇస్తే వారి వృత్తిని కాపాడినవారవుతారు.

పదిహేనేండ్ల సంది కొడ్తున్నా..

పదిహేనేండ్ల సంది డప్పు కొట్టుకుంట ఊర్ల సమాచారం ఇస్తున్నా. అన్ని గల్లీలల్లకు పోయి సమాచారం చెప్పి అస్తా. కాని జీతం మాత్రం తక్కువుంటది. గతంల రూ.30 నుంచి రూ.50 ఇస్తుండె. ఇప్పుడు డప్పు కొట్టిన రోజు మాత్రం రూ.100 ఇస్తున్నారు. అధికారులు చెప్పిన సమాచారం మొత్తం చెప్తున్నం కాని. మా గోడు ఓల్లు పట్టించుకోరు. ప్రభుత్వమే మాకు నెలనెలా జీతమిస్తె మంచిగుంటది. – ముసానిగల్ల నారాయణ, రామారెడ్డి



2017కు
చివరి పొద్దు..

ఎన్నో తీపి కబుర్లు.. కొన్ని చేదు జ్ఞాపకాలు.. 2017లో అన్నీ ఉన్నాయి.. స్ఫూర్తి పొందే కబుర్లు చెప్పింది. సవాళ్లను ఎదిరించాలనే ధైర్యం చూపింది. 2017లో చివరి సూర్యాస్తమయిది.. కొత్త ఉత్తేజంతో 2018 స్వాగతం పలకమని చెబుతోంది చిత్రం.
– సాక్షి, ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

భద్రతపై మరింత దృష్టి



నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): బంగారు తెలంగాణలో భాగంగా జిల్లా మరితం అభివృద్ధి చెందాలి. రాష్ట్రంలో, జిల్లాలో ఎలాంటి అలజడులు, అశాంతి లేకుండా ఉండేందుకు పోలీసుశాఖ కృషి చేస్తోంది. పోలీసు శాఖ నేరాల అదుపులో పటిష్టంగా పనిచేస్తోంది. భవిష్యత్తులో మరింత దృష్టిపెడతాం. జిల్లా అభివృద్ధి చెందాలంటే ముందుగా శాంతిభద్రతలు చాలా ముఖ్యం. ప్రజలందరూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసులకు సహకరించాలి. జిల్లా ప్రజలకు పోలీస్‌శాఖ తరపున కొత్త సంవత్సరం శుభాకాంక్షలు. – కార్తికేయ, నిజామాబాద్ సీపీ











నవలోకంలోకి..



- హోరెత్తిన కొత్త ఏడాది స్వాగత వేడుకలు
- చిందేసిన యువతీయువకులు
- జోరుగా మద్యం అమ్మకాలు
- బందోబస్తు నిర్వహించిన పోలీసులు

2018లో అంతా మంచే జరగాలని, నూతనోత్సాహంతో మరిన్ని విజయాలు తమ సొంతమవ్వాలనే అకాంక్షతో ప్రజలు 2018కు ఉరకలెత్తే ఉత్సాహంతో స్వాగతం పలికారు. 2017కు ఘనంగా వీడ్కోలు చెప్పారు. యువకులు బంగ్లాలపై డీజేలు పెట్టి తీన్‌మార్ స్టెప్పులేశారు. కొన్ని కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మద్యం దుకాణాలు 'ఫుల్'గా కనిపించాయి.

నిజామాబాద్‌కల్చరల్ (నిజామాబాద్‌అర్బన్):

ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు జిల్లా వ్యాప్తంగా 2017కు ముగింపు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువతీయువకులు చిన్నారులు ఆనందంగా గడిపారు. అర్ధరాత్రి 12 గంటలు కాగానే యువత కేక్ కట్ చేసి హంగామా చేశారు. కొత్త ఏడాదికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు. కొందరు యువకులు బైక్‌లపై తిరుగుతూ హ్యాపీ న్యూ ఈయర్ అంటూ సందడి చేశారు. డిసెంబర్ 31వ తేదీ ఆదివారం రావడం కూడా జోష్‌కు కారణమైంది.

నాన్‌వేజ్ వంటకాలకు భలే గిరాకీ

నాన్‌వెజ్ వంటకాలకు ఎక్కడలేని గిరాకీ ఏర్పడింది. హైదరాబాద్ స్పెషల్ బిర్యాని, చికెన్ వెరైటీలు, వెజ్ బిర్యానీలకు డిమాండ్ పెరిగింది. కేక్‌ల అమ్మకాలు జోరుగా సాగాయి. నగరంలోని హైదరాబాద్‌రోడ్డులో ఓ మూడు నక్షత్రాల హోటల్‌లో న్యూ ఈయర్ ధమాకా పేరుతో జంటలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగర్ శ్రీధర్ పాటలతో ఉర్రూతలూగించారు. డ్యాన్సర్లు హంగామా చేశారు. కాకతీయ కళాశాలలో విద్యార్థినులు నృత్యాలు చేసి న్యూ ఈయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.





కొంగొత్త ఆశలతో..

- నిరుద్యోగులు ఉద్యోగాల కోసం
- కార్మికులు వేతనాల కోసం..
- కొత్త ఏడాది వైపు ఎదురుచూపు..

కామారెడ్డి:

కాలగమనంలో మరో సంవత్సరం కనుమరుగు.. కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి తొలిఅడుగు.. నూతన సంవత్సరంలో కొత్త ఆశలు, ఆశయాలను సాధించుకొనేందుకు ప్రతి ఒక్కరూఆరాటపడుతున్నారు. 2017లో జరిగిన మంచీచెడులను బేరీజు వేసుకుంటూ కొత్త ఏడాదిలో కొంగొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్లేందుకు ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. గతం ఎలాగున్నా ఈ ఏడాది అంతా మంచే జరగాలని, తమ జీవితాల్లో మరిన్ని సుఖషాంతులు వెల్లివిరియాలని కోరుకుంటూ కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు సిద్ధం అవుతున్నారు.

కొలువుల కోసం పోరాటం..

తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ ద్వారా భారీగా నోటిఫికేషన్లు వస్తాయని నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకుని ముందుకు కదిలారు. కాని ఆశించినంత వారికి ప్రోత్సాహం లభించలేదు. అలాగే టీఆర్‌టీ పేరుతో ఉపాధ్యాయులు ఉద్యోగాల భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వేసినప్పటికీ పోస్టులు బాగున్నా కొన్నింటినే భర్తీ చేస్తున్నారనే అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉంది. కొత్త సంవత్సరంలోనైనా పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలని నిరుద్యోగులు కోరుకుంటున్నారు.

బీడీ పరిశ్రమే జీవితం..

జిల్లాలో చాలామంది మహిళలు కేవలం బీడీ పరిశ్రమ పైనే తమ జీవితాలు వెళ్లదీస్తున్నారు. యాజమాన్యాలు మాత్రం పనిదినాలు తగ్గిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేశాయి. జీవనభృతి పేరుతో కొందరిని ఆదుకున్నా, మెజారిటీ కార్మికులకు అన్యాయం జరిగిందని చెప్పొచ్చు. బోధన్ చక్కెర కర్మాగారాన్ని ప్రభుత్వం తమ చేతిలోకి తీసుకోవాలనే డిమాండ్ ఇప్పటికీ కార్మికులకు తీరని కోరికగా మిలిగిపోయింది. అలాగే మున్సిపల్ కార్మికులు ఇలా ఎందరో కొత్త సంవత్సరంలోనైనా తమ బతుకుల్లో వెలుగులు రావాలని ఎదురుచూ



అంతా ఆన్‌లైన్‌లోనే..

- గ్రీటింగ్ కార్డ్సను మరిచేపోయారు..
- శుభాకాంక్షలన్నీ సెల్‌లోనే..
- వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌మయం

శరవేగంగా దూసుకుపోతున్న ఈ టెక్నాలజీ యుగంలో గ్రీటింగ్‌కార్డులకు కాలం చెల్లిపోయింది.. కొన్నేళ్లక్రితం కొత్త సంవత్సరం వచ్చిందంటే చాలు గ్రీటింగ్ కార్డుల దుకాణాల వైపు పరుగులు తీసేవారు. పదిరోజుల ముందే దూరప్రాంతాలకు కార్డులను పోస్ట్ చేసేవారు. అలాగే ఏదైనా పండుగలకు కూడా శుభాకాంక్షలు తెలిపేందుకు కార్డులనే వాడేవారు. కాలం మారింది. అంతా వాట్సప్, ఫేస్‌బుక్ రోజులు నడుస్తున్నాయి. దీంతో గ్రీటింగ్ కార్డులకు ఆదరణ లేకుండాపోయింది. సె ల్ లేనిదే లోకం లేదు.. సెకన్లలో సమాచారాన్ని చేరవేసేందుకు ఎస్సెమ్మెస్, ఫేస్‌బుక్, వాట్సప్, స్కైప్‌ల కాలం వచ్చేసింది. వాటిని కొనేవారు లేరు. గ్రీటింగ్ కార్డు కొని పంపించినా చూసేవారికి సమయం ఉండటం లేదన్నది నిజం.

వ్యవసాయ రంగానికి 2017 మైలురాయి



ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖ సంతోషాలు కలగాలి. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలి. జిల్లా ప్రజలకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలంగాణ వ్యవసాయ రంగానికి 2017 ఒక మైలురాయి. దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్ర రైతులకు ముందస్తు పెట్టుబడిగా ఎకరానికి రూ.4వేలను 2017లోనే ప్రకటించింది. 1932 తర్వాత 86 ఏళ్లకు నేడు మళ్లీ ఆ స్థాయిలో భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాం. అదే విధంగా ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీ కూడా 2017లోనే. నిజాంసాగర్ నిండి లక్షలాది మంది రైతుల ముఖాల్లో చిరునవ్వు నింపింది. రూ.1200కోట్ల పంట దిగుబడులు రానున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు లభించాయి. 2018లో ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటితో నిజాంసాగర్ ఆయకట్టులోని 2.10లక్షల ఎకరాల ఆయకట్టుకు ఏటా రెండు పంటలకు నీరందిస్తూ, ఉభయ జిల్లాల భూములను సస్యశ్యామలం చేస్తాం.
– పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

కొత్త విజయాలు చేకూరాలి..



నిజామాబాద్ అర్బన్ : ఈ కొత్త సంవత్సరం అందరికీ విజయాలు చేకూరాలి. మరిన్ని విజయాలు సాధించాలి. జిల్లప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి. వివిధ రంగాల్లో ఉన్న వారికి ఈ ఏడాది గుర్తుండిపోయే విధంగా విజయాలు సొంతం కావాలి. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.
– ఎంపీ కల్వకుంట్ల కవిత













విద్యుత్ కాంతులీనుతున్న ఇందూరు రైల్వేస్టేషన్ ప్రాంగణం



భిక్కనూరులో..

